LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,201 | పేజీలు -12 | శనివారం - 16 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

# తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

## గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి

- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు



హైదరాబాద్: గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య మిగతా 2 లో

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది: పుతిన్



2లో

భారత్ ప్రగతిని ప్రశంసించిన పుతిన్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత్‌కు శుభాకాంక్షలు

- భారత్-రష్యా బంధం మరింత బలపడుతుందని వ్యాఖ్య
- ఐఎస్ఎస్ నుంచి రష్యా వ్యోమగాముల శుభాకాంక్షలు
- భారత్-రష్యా అంతరిక్ష బంధాన్ని గుర్తుచేసిన కికీనా



2లో

## ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!

- అవినీతిపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు
- రూ.5 లక్షల ఇంటికి 500 నిబంధనలంటూ మండిపాటు
- భారీ దోపిడీ జరుగుతోందని ఆరోపణ
- రాజగోపాల్ మాటలతో ఏకీభవిస్తున్నానన్న కేటీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు మిగతా 2 లో



2లో

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది బండి సంజయ్

- నిషేధిత భూముల ముసుగులో భారీ దోపిడీ జరుగుతోందన్న బండి సంజయ్
- ఏకంగా 95 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని ప్రశ్న
- ప్రభుత్వం వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేరుస్తున్నారని విమర్శ

# 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దాం

## వికాసం నుంచి వైభవం వైపు ఏపీ: సీఎం చంద్రబాబు

- 80వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా అమరావతిలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- గత పాలనలోని విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నామన్న సీఎం
- రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు, వచ్చే ఏడాది పోలవరం పూర్తిపై హామీ
- వివిధ శాఖల శకటాల ప్రదర్శన, ప్రతిభావంతులైన పోలీసులకు పతకాల ప్రదానం



అమరావతి: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా 2 లో



2లో

## తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉంది.. భక్తులు పరిస్థితిని గమనించి రావాలి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

- భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్న టీటీడీ చైర్మన్
- వారాంతపు సెలవులతో తిరుమలకు పోటెత్తిన భక్తులు
- సర్వదర్శనానికి సుమారు 18 నుంచి 20 గంటల సమయం
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి శిలాతోరణం వరకు చేరిన క్యూలైన్లు

## బ్రిటీష్ కాలం నాటి కుట్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది

### చరిత్రను అర్థం చేసుకున్నవారే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరు

- బ్రిటీష్ వారి విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రమైందని వ్యాఖ్య
- ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని మండిపాటు



హైదరాబాద్: ఆంగ్లేయుల పాలనలో జరిగిన దారుణాలు, సమాజాన్ని ముక్కలు చేయడానికి వారు అవలంబించిన 'విభజించి పాలించే' కుట్రల గురించి నేటి తరానికి పూర్తి స్థాయిలో తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత మిగతా 2 లో



## విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు అందించిన మంత్రి లోకేశ్

2లో

- విజయవాడలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్
- పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన మంత్రి
- ప్రభుత్వ శాఖల ప్రగతిని వివరిస్తూ సాగిన శకటాల ప్రదర్శన
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు
- విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు అందజేత

## ఎర్రకోట నుంచి ప్రధాని వరాల జల్లు.. యువత, టెక్నాలజీ, క్రీడలే లక్ష్యంగా కీలక ప్రకటనలు



2లో

- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని కీలక ప్రకటనలు
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని హామీ

# ఏడాదిలో 87 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు, రూ.3,095 కోట్ల వ్యయం

## ఏపీలో రోజూ 24 లక్షల మంది మహిళల ఉచిత ప్రయాణం

- ★ 'స్త్రీ శక్తి'కి ఏడాది పూర్తి.. ఏడాది పూర్తి చేసుకున్న స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం
- ★ ప్రతిరోజూ సగటున 24 లక్షల మంది మహిళలు వినియోగం
- ★ మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' ఉచిత బస్ ప్రయాణ పథకం విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని ప్రభుత్వం వెల్లడించింది. పథకం తొలి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు (ఆగస్టు 15) ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, లబ్ధిదారులైన మహిళలతో ముచ్చటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ఆర్టీసీ బస్సు ఎక్కి, అందులో ప్రయాణిస్తున్న మిగతా 2 లో



2లో

## జెన్-జీ శక్తితోనే మార్పు.. అవినీతి, కులాలపై పోరాటమే నిజమైన స్వేచ్ఛ

- తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో విజయ్
- చెన్నైలోని చారిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- అవినీతిని అంతమొందించడం రెండో స్వాతంత్ర్య పోరాటం లాంటిదేనన్న విజయ్
- స్వాతంత్ర్య సమరయోధుల పింఛనును రూ. 23 వేలకు పెంచుతున్నట్లు ప్రకటన

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది: డిప్యూటీ సీఎం పవన్



2లో

- కాకినాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్ కల్యాణ్
- ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదుగుతోందని వ్యాఖ్య

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం: సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. 32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## బ్రిటీష్ కాలం నాటి కుట్రలు నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉంది: కవిత

హైదరాబాద్: ఆంగ్లేయుల పాలనలో జరిగిన దారుణాలు, సమాజాన్ని ముక్కలు చేయడానికి వారు అవలంబించిన 'విభజించి పాలించే' కుట్రల గురించి నేటి తరానికి పూర్తి స్థాయిలో తెలియాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. మన చరిత్రను సరిగ్గా అర్థం చేసుకున్న వారు మాత్రమే దేశ భవిష్యత్తును అద్భుతంగా నిర్మించగలరని ఆమె అన్నారు. తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కవిత పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రెండు ప్రపంచ యుద్ధాల్లో భారతీయ సైనికులను బలవంతంగా వాడుకుని వేలాదిమంది ప్రాణాలను బ్రిటీషర్లు బలితీసుకున్నారని మండిపడ్డారు. వారు తెచ్చిన విధానాల వల్లే దేశంలో కుల వ్యవస్థ మరింత తీవ్రతరమైందని, అడవుల్లో ప్రశాంతంగా జీవించే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. బ్రిటీష్ పాలకులు దేశం విడిచి వెళ్లినా, వారి ఆలోచనా వైఖరి మాత్రం ఇంకా ఇక్కడే ఉండిపోవడం విచారకరమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మాట్లాడేవారే గొప్ప అన్నట్లుగా చూస్తూ, మాతృభాష అయిన తెలుగు మాట్లాడేవారిని తక్కువ చేసి చూడడం ఆనాటి గులాంగిరీకి నిదర్శనమన్నారు. చర్మం రంగును బట్టి మన మధ్య వైషమ్యాలు సృష్టించిన ఆనాటి మైండ్‌సెట్‌ను వీడి, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ముందుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు.

## భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుంది: పుతిన్

ఢిల్లీ: భారత్ సాధిస్తున్న ప్రగతిని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. ఆర్థిక, సామాజిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ అద్భుతమైన విజయాలు సాధిస్తోందని అన్నారు. ప్రపంచ వేదికపై భారత్ తనకంటూ ప్రత్యేక గౌరవాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి పుతిన్ శుభాకాంక్షలు తెలిపారు. భారత్, రష్యా మధ్య సంబంధాలు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని పుతిన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి, ఎస్‌సీఓ, బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ భద్రత, స్థిరత్వానికి కూడా ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అన్నారు. భారత్ అభివృద్ధి ప్రయాణానికి రష్యా అండగా ఉంటుందని రష్యా రాయబారి డెనిస్ అలిపోవ్ చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్ ముందుకు సాగుతున్న తీరును చూస్తే ప్రజల కలలన్నీ నెరవేరుతాయనే నమ్మకం ఉందన్నారు. రష్యా మద్దతు భవిష్యత్తులోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి రష్యా వ్యోమగాములు ప్యోటర్ దుబ్రోవ్, అన్నా కికీనా, ఆంద్రే ఫెద్యాయెవ్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్-రష్యా అంతరిక్ష సహకారాన్ని వారు గుర్తుచేశారు. 1975లో ఆర్యభట ఉపగ్రహ ప్రయోగంతో మొదలైన సహకారం 1984లో రాకేశ్ శర్మ అంతరిక్షయాత్రతో మరింత బలపడిందని కికీనా చెప్పారు. ప్రస్తుతం గగన్‌యాన్ కోసం భారత వ్యోమగాములకు రష్యాలో శిక్షణ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. భారత్, రష్యా స్నేహం చిరకాలం కొనసాగాలని ఫెద్యాయెవ్ ఆకాంక్షించారు.

## విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి పతకాలు అందించిన మంత్రి లోకేశ్

విజయవాడ: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించింది. విజయవాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి వ్యక్తిగతంగా పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ప్రజాసేవలో అంకితభావంతో పనిచేస్తున్న వారిని గుర్తించి గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అజిత్ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో శనివారం జరిగిన ఈ వేడుకలు పండుగ వాతావరణంలో, అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నారా లోకేశ్ ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్, హోంగార్డ్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ, యూత్ రెడ్ క్రాస్ సహా పలు విభాగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కవాతును పర్యవేక్షించి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వ పాలన, ప్రగతిని ప్రతిబింబిస్తూ వ్యవసాయం, వైద్యం, విద్య, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, అటవీ, రవాణా, పౌర సరఫరాలు, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, జలవనరుల శాఖల శకటాలు కనులవిందు చేశాయి. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, ఏపీ విపత్తు స్పందన దళం, విజయవాడ నగరపాలక సంస్థ, పోలీస్ కమిషనరేట్ డ్రోన్ నిఘా విభాగం శకటాలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలకు చేసిన నృత్యాలు, విన్యాసాలు ఆహూతులను అలరించాయి. చిన్నారుల ప్రదర్శనలు స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపాయి. కార్యక్రమం ముగింపులో, ముందుగా ప్రకటించిన విధంగా వివిధ శాఖలలో ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని మంత్రి నారా లోకేశ్ పేరుపేరునా అభినందించి, వారికి పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, నగర ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలలో రద్దీ ఎక్కువగా ఉంది.. భక్తులు పరిస్థితిని గమనించి రావాలి

తిరుపతి: శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. అయితే, భక్తులు తిరుమల రద్దీని దృష్టిలో ఉంచుకుని, తమ యాత్రను ముందుగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. దర్శన సమయంలో సంయమనం పాటిస్తూ, టీటీడీ సిబ్బందికి సహకరించాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు. వారాంతపు సెలవులు కావడంతో తిరుమలకు భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. దీంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల శిలాతోరణం వరకు బారులు తీరాయి. ప్రస్తుతం దర్శన టికెట్లు, టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 18 నుంచి 20 గంటల సమయం పడుతోంది. ఆగస్టు 14వ తేదీన మొత్తం 73,699 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 39,884 మంది తలనీలాలు సమర్పించగా, హుండీ ద్వారా రూ. 4.03 కోట్ల ఆదాయం లభించింది. అదేవిధంగా, టీటీడీ మొత్తం 4.31 లక్షల లడ్డూలను విక్రయించగా, 2.41 లక్షల మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించింది. భారీ రద్దీ ఉన్నప్పటికీ, భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, వైద్య సేవలు వంటి సౌకర్యాలను టీటీడీ నిరంతరాయంగా అందిస్తోంది. శుక్రవారం ఒక్కరోజే అశ్విని ఆసుపత్రిలో 3,559 మందికి వైద్య సేవలు అందించినట్లు అధికారులు తెలిపారు. రద్దీని క్రమబద్ధీకరించేందుకు, భక్తుల నిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు టీటీడీ అధికారులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు.

## ఆయన చెప్పింది నిజమే'.. రాజగోపాల్ రెడ్డికి కేటీఆర్ మద్దతు!

హైదరాబాద్: కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన తీవ్ర ఆరోపణలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. అభివృద్ధి పేరుతో కొందరు అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.లక్షల కోట్లు దోచుకుంటున్నారని రాజగోపాల్ చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ అన్నారు. పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5-6 లక్షలు ఇవ్వాలంటే ప్రభుత్వం 500 నిబంధనలు పెడుతోందని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. అదే సమయంలో పెద్ద మొత్తంలో దోపిడీ జరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆయన ధ్వజమెత్తారు. రాజగోపాల్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వంపై నేరుగా విమర్శలు చేశారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారిపై పోరాడతానని హెచ్చరించారు. తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని అన్నారు. పేదల ఇళ్ల విషయంలో నిబంధనలు కఠినంగా పెడుతున్న ప్రభుత్వం భారీ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వేల కోట్ల అవినీతికి పాల్పడుతున్నారన్న రాజగోపాల్ రెడ్డి మాటలు నిజమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే చేస్తున్నారని చెప్పారు. తెలంగాణను రాహుల్ గాంధీ, ఏఐసీసీకి ఏటీఎంగా మార్చుకున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణకు వచ్చిన ప్రతిసారీ ప్రధాని మోదీ రాష్ట్రం ఏఐసీసీకి ఏటీఎంగా మారిందని చెబుతున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. మరి అలాంటి ఆరోపణలు వస్తున్నప్పుడు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఈడీ దాడులు జరిగినా ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించలేదన్నారు.

## ఏడాదిలో 87 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు, రూ.3,095 కోట్ల వ్యయం

మొదటి పేజీ తరువాయి

ఈ పథకం ద్వారా రాష్ట్రంలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని ప్రభుత్వం వెల్లడించింది. పథకం తొలి వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు (ఆగస్టు 15) ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, లబ్ధిదారులైన మహిళలతో ముచ్చటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక ఆర్టీసీ బస్సు ఎక్కి, అందులో ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడారు. పథకం అమలు తీరుపై వారి నుంచి నేరుగా అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి కుటుంబాలు, జీవనోపాధి, ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ పథకం ద్వారా వారికి కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. ఎన్డీయే ప్రభుత్వం 'సూపర్ సిక్స్' హామీలలో భాగంగా 2025 ఆగస్టు 15న ఈ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. ప్రయాణ సమయంలో ఏపీకి చెందినవారని ధ్రువీకరించే గుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో ఎంత దూరమైనా, ఎన్నిసార్లైనా ప్రయాణించేందుకు ఎలాంటి పరిమితి లేదు. ప్రధాన పండుగల సమయంలో దేవాలయాలకు నడిపే ప్రత్యేక బస్సులకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపజేశారు.

### గణనీయంగా పెరిగిన ప్రయాణికులు

ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 87 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదయ్యాయి. పథకానికి ముందు రోజుకు సగటున 9.47 లక్షలుగా ఉన్న మహిళా ప్రయాణికుల సంఖ్య, ఇప్పుడు 24 లక్షలకు చేరింది. దీంతో ఆర్టీసీ మొత్తం ప్రయాణికుల్లో మహిళల వాటా 40 శాతం నుంచి 62 శాతానికి పెరిగింది. ఈ పథకం వర్తించే బస్సుల్లో ఆక్యుపెన్సీ రేటు 93 శాతానికి చేరుకోవడం విశేషం. ఏపీఎస్‌ఆర్టీసీకి చెందిన 9,978 బస్సుల్లో దాదాపు 7,631 బస్సుల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది.

భారీగా ప్రభుత్వ వ్యయం, పెరిగిన ఆదరణ

ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం రోజుకు రూ.8.53 కోట్ల సబ్సిడీని భరిస్తున్నట్లు తెలిపింది. మొదటి ఏడాదిలో మొత్తం ఖర్చు రూ.3,095 కోట్లుగా నమోదైంది. 2026-27 బడ్జెట్‌లో కూడా ఈ పథకం కొనసాగింపు కోసం రూ.1,420 కోట్లు కేటాయించారు. ఈ పథకం వల్ల మహిళలకు రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు విద్య, ఉపాధి, వైద్యం, వ్యాపారం వంటి అవసరాలకు సులువుగా ప్రయాణించే అవకాశం కలిగిందని ప్రభుత్వం పేర్కొంది. ఒక్కో లబ్ధిదారు కుటుంబానికి నెలకు సుమారు రూ.1,000 ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేశారు. ఈ పథకం వచ్చాక కొన్ని రూట్లలో ప్రైవేట్ వాహనాలు, షేర్ ఆటోల వాడకం తగ్గి ప్రభుత్వ రవాణాకు ఆదరణ పెరిగింది. అయితే, మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడంతో ఆర్టీసీపై అదనపు భారం పడుతోంది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా అదనపు బస్సుల అవసరాన్ని అంచనా వేస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గతంలో వెల్లడించారు. తెలంగాణలో 'మహాలక్ష్మి', కర్ణాటకలో 'శక్తి' పేరుతో ఇలాంటి పథకాలే అమలవుతున్నాయి. మహిళల అభివృద్ధి, వారి రవాణా ఖర్చులను తగ్గించడమే లక్ష్యంగా ఈ పథకాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన కోసం ఐక్యంగా పనిచేద్దాం

అమరావతి: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేసి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఆయన స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రాష్ట్రాన్ని వికాసం నుంచి వైభవం వైపు, సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా నడిపిస్తున్నామని, 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనకు ఐదున్నర కోట్ల మంది ఆంధ్రులు సంకల్పం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

"భారతీయులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. దశాబ్దాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగఫలమే మన స్వాతంత్ర్యం. 80 ఏళ్ల క్రితం మన పెద్దలు కన్న కలలను సాకారం చేసి, 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలబెడదాం. ఈ దేశానికి మనమేం ఇవ్వగలమని ఆలోచించడమే 'అనే నేను...' సంకల్పం. రాబోయే 20 ఏళ్లు దేశ భవిష్యత్తు కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రధాని మోదీ ఇచ్చిన వికసిత్ భారత్, మనం నిర్దేశించుకున్న స్వర్ణాంధ్ర లక్ష్యాలు వేర్వేరు కావు. ఐక్యంగా ఈ లక్ష్యాలను సాధిద్దాం" అని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

గత పాలన విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా విధ్వంసానికి గురైందని, వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గత పాలకుల అహంకారం, అవినీతి, అరాచకాలతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను స్వీకరించాం. గత 26 నెలల్లో విధ్వంసం నుంచి వికాసం వైపు, సంక్షోభం నుంచి స్థిరత్వం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే మా లక్ష్యం. ప్రజల మద్దతు, కూటమి ఐక్యత, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి కొత్త ఊపిరి పోశాం" అని తెలిపారు. పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ వంటి అన్ని అంశాల్లో కేంద్రం సహకరిస్తోందన్నారు. గత ప్రభుత్వ అప్పులను రీషెడ్యూల్ చేసి రూ.8,269 కోట్లు ఆదా చేశామని, రాష్ట్ర వృద్ధి రేటును 11.3 శాతానికి పెంచామని వివరించారు.

పెట్టుబడుల వెల్లువ, ఉద్యోగాల కల్పన

పారిశ్రామికవేత్తల్లో విశ్వాసం నింపేందుకు 28 కొత్త పారిశ్రామిక విధానాలు తీసుకొచ్చామని సీఎం తెలిపారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం. ఇప్పటికే రూ.24 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా, వాటిలో రూ.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. తద్వారా 11 లక్షల ఉద్యోగాలు వస్తాయి. గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, దాల్మియా సిమెంట్, హీరో, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి అనేక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయి. 36 రోజుల్లోనే ఆమ్కా డిఫెన్స్ ప్రాజెక్టుకు అనుమతులిచ్చి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను నిరూపించాం. యువత గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇకపై ఏటా డీఎస్సీ ఉంటుంది. ఇప్పటికే 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం" అని సీఎం పేర్కొన్నారు.

వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట

'అన్నదాత సుఖీభవ' కింద ప్రతి రైతుకు ఏటా రూ.20 వేలు అందిస్తున్నామని, వ్యవసాయంలో ఆధునిక టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. "లక్ష కోట్లతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. మదనపల్లెలో త్వరలో హార్టికల్చర్ యూనివర్సిటీకి శ్రీకారం చుడతాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తున్నాం. గత 26 నెలల్లో సాగునీటి ప్రాజెక్టులపై రూ.25 వేల కోట్లు ఖర్చు చేశాం. మరో మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశాం. 30 ఏళ్ల కల అయిన వెలిగొండ ఫేజ్-1ను త్వరలో ప్రారంభిస్తున్నాం. వంశధార-నాగావళి అనుసంధానం 73 శాతం పూర్తయింది. వచ్చే ఏడాది పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం" అని హామీ ఇచ్చారు.

అభివృద్ధి, సంక్షేమంలో సమతుల్యత

రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని సీఎం వివరించారు. రాష్ట్రంలో రూ.64 వేల కోట్ల రైల్వే పనులు, రూ.38 వేల కోట్ల హైవే పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీకగా అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మిస్తామన్నారు. మహిళా సాధికారతకు 'స్వయం బ్రాండ్', పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఇచ్చామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, నకిలీ మద్యంపై ఉక్కుపాదం వంటి చర్యలు తీసుకున్నామన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం రూ.30,849 కోట్ల బకాయిలు చెల్లించామని, ప్రజా భద్రతలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని స్పష్టం చేశారు. 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ద్వారా గంజాయి, డ్రగ్స్‌ను అణిచివేస్తున్నామని తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఏపీఎస్పీ, సీఆర్పీఎఫ్, కర్ణాటక పోలీసు దళాలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ విద్యార్థులు నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురు పోలీసు అధికారులకు, సిబ్బందికి ముఖ్యమంత్రి పతకాలను ప్రదానం చేశారు.

## ఎర్రకోట నుంచి ప్రధాని వరాల జల్లు.. యువత, టెక్నాలజీ, క్రీడలే లక్ష్యంగా కీలక ప్రకటనలు

ఢిల్లీ: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట వేదికగా దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా యువత, విద్య, టెక్నాలజీ, క్రీడలు, పౌర రక్షణ, సెమీకండక్టర్, అణుశక్తి వంటి కీలక రంగాల్లో పలు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలను ప్రకటించారు. దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఈ నిర్ణయాలు కీలకపాత్ర పోషిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్

పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఖరీదైన కోచింగ్ క్లాసుల వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారాన్ని ఈ పథకం తగ్గిస్తుందని ఆయన తెలిపారు. "తమ పిల్లలను కోచింగ్‌కు పంపకపోతే అది తమ కుటుంబ ప్రతిష్ఠకు భంగమని చాలా మంది తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఈ ఒత్తిడితో ఆర్థిక స్థోమత లేకపోయినా అప్పులు చేసి మరీ పిల్లలను కోచింగ్ సెంటర్లకు పంపిస్తున్నారు. ఈ భారాన్ని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని మోదీ వివరించారు. దేశంలో ఉన్న డిజిటల్ మౌలిక సదుపాయాలు, నిపుణులైన ఉపాధ్యాయులను ఉపయోగించుకుని ఈ ఉచిత కోచింగ్ నెట్‌వర్క్‌ను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

క్రీడలు, ఒలింపిక్స్‌పై భారీ లక్ష్యాలు

క్రీడా రంగంలో భారత్ బలమైన శక్తిగా ఎదుగుతోందని, 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మోదీ స్పష్టం చేశారు. అయితే, ఒలింపిక్స్‌లోని అనేక క్రీడాంశాల్లో కనీసం అర్హత కూడా సాధించలేకపోవడం విచారకరమని అన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు దేశవ్యాప్తంగా క్రీడా ప్రతిభ అన్వేషణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. "5 నుంచి 15 ఏళ్లలోపు వయసున్న పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను గుర్తించి, వారికి ప్రపంచస్థాయి శిక్షణ ఇస్తాం. 2036 నాటికి ఒలింపిక్స్‌లోని అత్యధిక ఈవెంట్లలో మన అథ్లెట్లు పాల్గొనేలా చూడటమే మా లక్ష్యం" అని మోదీ తెలిపారు.

### టెక్నాలజీ, వ్యూహాత్మక రంగాల్లో స్వయంసమృద్ధి

మారుతున్న ప్రపంచంలో చిప్స్ (సెమీకండక్టర్లు) ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ప్రధాని, ఈ రంగంలో భారత్‌ను స్వయంసమృద్ధం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. "ఇప్పటికే దేశంలో మూడు కీలకమైన సెమీకండక్టర్ ప్లాంట్లు ఏర్పాటయ్యాయి. రాబోయే 7-8 ఏళ్లలో మరో 5 నుంచి 8 కొత్త ప్లాంట్లు కార్యకలాపాలు ప్రారంభిస్తాయి" అని ఆయన వెల్లడించారు. దీనితో పాటు కోటి మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణ అందిస్తామని ప్రకటించారు. ఏఐ రంగంలో ప్రపంచానికి నాయకత్వం వహించే సత్తా భారత యువతకు అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని పేర్కొన్నారు. అణు విద్యుత్ రంగంలోనూ భారత్ భారీ లక్ష్యాలను నిర్దేశించుకుందని మోదీ తెలిపారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాబోయే 6-7 ఏళ్లలో ఐదు కొత్త అణు రియాక్టర్లను అందుబాటులోకి తీసుకువస్తామని, ఫాస్ట్ బ్రీడర్ న్యూక్లియర్ టెక్నాలజీలో భారత్ సాధించిన పురోగతి అణు ఇంధన స్వయంసమృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు.

### పౌర రక్షణ, ఇతర లక్ష్యాలు

ఆధునిక విపత్తులు, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు పౌర రక్షణ (సివిల్ డిఫెన్స్) వ్యవస్థను బలోపేతం చేస్తామని ప్రధాని తెలిపారు. ఇందుకోసం ఆధునిక శిక్షణతో కూడిన పటిష్ఠమైన వాలంటీర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వీటన్నింటితో పాటు, 2047 నాటికి ఫార్చ్యూన్ 500 కంపెనీల జాబితాలో 50 భారత కంపెనీలు, ప్రపంచ టాప్-5 బ్యాంకుల్లో ఒక భారత బ్యాంకు ఉండాలనే బృహత్ లక్ష్యాలను కూడా మోదీ నిర్దేశించారు.

## 22ఏ పేరుతో భారీ దోపిడీ జరుగుతోంది: బండి సంజయ్

హైదరాబాద్: తెలంగాణలో నిషేధిత భూముల జాబితా (22ఏ) ముసుగులో భారీ దోపిడీ సాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనల మధ్య ఎలాంటి తేడా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న 2.77 కోట్ల ఎకరాల్లో ఏకంగా 95 లక్షల ఎకరాలను 22ఏ నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారని బండి సంజయ్ నిలదీశారు. ప్రజలు కష్టపడి కొనుక్కున్న స్థలాలు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, ప్రభుత్వమే వేలం వేసిన భూములను కూడా ఈ జాబితాలో చేర్చి వేధిస్తున్నారని విమర్శించారు. విద్యాసంస్థల ఫీజు రీయింబర్స్ మెంట్ పాత బకాయిలను ఇంకా చెల్లించకుండా, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అడ్వాన్స్ ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. జెన్-జీ యువతకు స్థానం కల్పిస్తామనే కాంగ్రెస్ మాటలు నిజమైతే... వెంటనే యువకులకు మంత్రి పదవులు, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని సవాల్ విసిరారు.

## జెన్-జీ శక్తితోనే మార్పు.. అవినీతి, కులాలపై పోరాటమే నిజమైన స్వేచ్ఛ

తమిళనాడు: తమిళనాడు నూతన ముఖ్యమంత్రి విజయ్ తన తొలి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో రాజకీయ ప్రత్యర్థులకు బలమైన హెచ్చరికలు జారీ చేయడంతో పాటు యువత, సామాజిక మార్పుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చెన్నైలోని చారిత్రాత్మక ఫోర్ట్ సెయింట్ జార్జ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించిన ఆయన, రాష్ట్రంలో అవినీతిని అంతమొందించడం కూడా ఒక రెండో స్వాతంత్ర్య పోరాటం లాంటిదేనని స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో జెన్-జీ, యువతదే కీలక పాత్ర అని పేర్కొన్న విజయ్... కులం, మతం పేరుతో ప్రజలను విభజించే సంకెళ్లను తెంచినప్పుడే దేశంలో నిజమైన స్వేచ్ఛ సాధ్యమవుతుందని అన్నారు. తమిళనాడు హక్కులు, భాషా విధానం, ఆర్థిక వాటా విషయంలో తమ ప్రభుత్వం ఏమాత్రం రాజీపడదని... కేంద్ర ప్రభుత్వంతో పరిపాలనాపరమైన సహకారం ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ చర్యలనైనా తీవ్రంగా నిరోధిస్తామని హెచ్చరించారు. ఇదే వేదికపై స్వాతంత్ర్య సమరయోధుల సంక్షేమం కోసం పలు కీలక ప్రకటనలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఇచ్చే పింఛనును రూ. 23 వేలకు పెంచుతున్నట్టు ప్రకటించారు. అలాగే వీరపాండ్య కట్టబొమ్మన్, వి.ఓ. చిదంబరం పిళ్లై వంటి వీరుల వారసులకు ప్రత్యేక నిధులను ప్రకటిస్తూ, రాబోయే రోజుల్లో సుపరిపాలనతో తమిళనాడును సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తామని తెలిపారు.

## వికసిత్ భారత్ సంకల్పంలో ఏపీ తన పాత్ర పోషిస్తుంది: డిప్యూటీ సీఎం పవన్

అమరావతి: బలమైన, సమర్థవంతమైన దేశంగా ప్రపంచానికి నాయకత్వం వహించే దిశగా భారత్ అడుగులు వేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకినాడలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. ఒక తరం స్వాతంత్ర్యం కోసం పోరాడితే, మరో తరం దానిని కాపాడిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 'వికసిత్ భారత్' సంకల్పంలో ఏపీ కూడా తనదైన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని భరోసా ఇచ్చారు. అంతకుముందు పవన్ కల్యాణ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, నగర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నక్సలిజం అంతమైంది.. కానీ 'దిమాగీ నక్సల్స్' ఇంకా ఉన్నారు: మోదీ



ఢిల్లీ: దేశంలో సాయుధ నక్సలిజం, మావోయిస్టు హింసను దాదాపుగా అంతం చేశామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అయితే మావోయిస్టు భావజాలం మాత్రం ఇంకా కొనసాగుతోందని హెచ్చరించారు. ఆ ఆలోచనా విధానంతో ఉన్న వారిని 'దిమాగీ నక్సల్స్'గా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులు అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని, సమాజంలో హింస, అశాంతిని ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. అడవుల్లో సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించడంలో ప్రభుత్వం విజయం సాధించిందని ప్రధాని చెప్పారు. దశాబ్దాలుగా దేశాన్ని వేధించిన ఈ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని అన్నారు. అయితే సాయుధ నక్సల్స్ అంతమైనా వారి భావజాలం పూర్తిగా అంతం కాలేదని పేర్కొన్నారు. మావోయిస్టు ఆలోచనా విధానం ఉన్న కొందరు సంస్థలు, వ్యవస్థల్లోకి చొరబడి ప్రభావం చూపేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారిని గుర్తించి అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 2014లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజే దేశాన్ని నక్సలిజం నుంచి విముక్తి చేయాలని నిర్ణయించుకున్నామని మోదీ తెలిపారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు నక్సలిజం దేశంలోని అనేక ప్రాంతాలను తీవ్రంగా ప్రభావితం చేసిందన్నారు. యువత, కుటుంబాలు, భద్రతా బలగాలు ఈ హింసతో తీవ్రంగా నష్టపోయాయని చెప్పారు. తుపాకీ భయంతో ప్రజలను బందీలుగా మార్చిన పరిస్థితులు ఉండేవని, రాజ్యాంగ వ్యవస్థను బలహీనపరిచేందుకు మావోయిస్టులు ప్రయత్నించారని ఆరోపించారు. ప్రస్తుతం నక్సలిజం చివరి దశలో ఉందని, పూర్తిగా నిర్మూలించే దిశగా వేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. సాయుధ నక్సలిజంపై పోరాటంతోనే తమ పని పూర్తికాదని మోదీ స్పష్టం చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు హింస, అరాచకాన్ని ప్రోత్సహించేందుకు వివిధ మార్గాలను ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. సమాజాన్ని తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించే ఇలాంటి వారిని గుర్తించి ఒంటరి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కూడా నక్సలిజం నిర్మూలనను ప్రశంసించారు. దశాబ్దాలుగా దేశానికి తీవ్ర సవాలుగా ఉన్న నక్సలిజాన్ని అంతం చేయడం గొప్ప విజయమని అన్నారు. గతంలో నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయని పేర్కొన్నారు. బస్తర్ ఒలింపిక్స్, బస్తర్ పండుగ వంటి కార్యక్రమాల్లో స్థానిక ప్రజల భాగస్వామ్యం పెరగడం మార్పునకు నిదర్శనమని తెలిపారు.

## మధిర కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు.. జాతీయ జెండా ఆవిష్కరణ జడ్జి దీప్తి వేముల..



మధిర, ఆగస్టు 15: లోకల్ గైడ్:భారత దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మధిర పట్టణంలో ఈరోజు అత్యంత ఘనంగా,వాతావరణంలో జరిగాయి.ఈ సందర్భంగా మధిర పట్టణంలోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా జూనియర్ సివిల్ జడ్జీలు దీప్తి వేముల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించి,కోర్టు సిబ్బందికి,ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశం కోసం ప్రాణాలర్పించిన మహానీయుల త్యాగాలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో జడ్జ్ నిష్కా పాత్రుడు,మధిర తాసిల్దార్ రాంబాబు, సీఐ రమేష్,రూరల్ ఎస్.ఐ విశ్వతేజ,టౌన్ ఎస్.ఐ నమిత,కోర్టు న్యాయవాదులు, పాత్రికేయులు,కోర్టు సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ స్ఫూర్తిని చాటుకున్నారు..

## దేశభక్తి చాటిన వేళ.. విద్యార్థుల భవిష్యత్తుకు బాసట!

### ప్రతిభావంతులకు మండేపూడి అరుణ ఆర్థిక ప్రోత్సాహం.. గేట్ కారేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 15 :మండలంలోని గేట్ కారేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులతో దేశభక్తి ప్రతిజ్ఞ చేయించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండేపూడి వెంకటప్పారావు (పెద్దబాబు) జ్ఞాపకార్థం ఆయన భార్య మండేపూడి అరుణ విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలిచారు. గేట్ కారేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024--25, 2025--26 విద్యా సంవత్సరాల్లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించారు.ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ.2,000 చొప్పున, తృతీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.1,000 చొప్పున నగదు బహుమతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ ఆధ్వర్యంలో గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా అందజేశారు.2024--25 పదో తరగతి బ్యాచ్‌లో భూక్యా ఇందు ప్రథమ ర్యాంకు, భూక్యా సాయితేజ ద్వితీయ ర్యాంకు, భూక్యా జీవన్ తృతీయ ర్యాంకు సాధించారు. 2025--26 బ్యాచ్‌లో ఎం. భానుప్రసాద్ ప్రథమ ర్యాంకు, ఏ. హరీష్ ద్వితీయ ర్యాంకు, జి. వివేక్ తృతీయ ర్యాంకులు సాధించి నగదు బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల మండేపూడి అరుణ చూపిస్తున్న ప్రేమ, అభిమానం, సేవాభావం అభినందనీయమన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఆర్థికంగా ప్రోత్సహించడం ద్వారా వారి చదువుపై మరింత ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు గ్రామ ప్రజలు కూడా ముందుకు వచ్చి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్పందించుకోవాలి .

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందికి, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో దేశ సమగ్రత, జాతీయ సమైక్యత, సోదరభావాన్ని కాపాడుకుంటూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు.దేశ సమగ్రత, ఐక్యతతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారికి మెరుగైన, నాణ్యమైన సేవలను అందించాలని పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు.విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, నిజాయితీతో పనిచేస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని ఎస్పీ కోరారు. ప్రజల సహకారంతో శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ నల్గొండ జిల్లాను మరింత సురక్షితమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం గ్రామపంచాయతీలో తలకిందులుగా జాతీయ జెండా ఆవిష్కరణ.. విమర్శల వెల్లువ! తీవ్ర అవమానం.



లోకల్ గైడ్ ఆగస్టు 15 బయ్యారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని బయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాకు తీవ్ర అవమానం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భారత జాతీయ పతాకాన్ని తలకిందులుగా ఎగురవేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

### వివరాల్లోకి వెళితే:

బయ్యారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే, జెండాను కట్టే సమయంలో చేసిన తప్పిదం కారణంగా పైన ఉండాల్సిన కాషాయ రంగు క్రిందికి, క్రింద ఉండాల్సిన ఆకుపచ్చ రంగు పైకి వచ్చేలా తలకిందులుగా జెండాను ఎగురవేశారు.

జెండా తలకిందులుగా ఎగురుతున్న విషయాన్ని అక్కడున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఎవరూ గమనించకుండానే యథావిధిగా జెండా వందనం (సెల్యూట్) సమర్పించారు.

### వెల్లువెత్తిన విమర్శలు:

ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వెలుగులోకి రావడంతో స్థానికులు, ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ బాధ్యులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జాతీయ జెండా నియమావళి (ఖీశ్రీూస్త్ర జశీసవ శీట ×అఎఱూ) ప్రకారం జాతీయ పతాకాన్ని అవమానించిన బాధ్యులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కారేపల్లి మాంటిసోరి స్కూల్‌లో ఘనంగా 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

భారత దేశ ఖ్యాతి , గొప్పతనాన్ని చిన్నారులకు వివరించిన ప్రిన్సిపాల్ మినీ జోజో



ఖమ్మం జిల్లా , కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 15 : కారేపల్లి మాంటిసోరి స్కూల్‌లో స్కూల్ ప్రిన్సిపాల్ మినీ జోజో మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణను అందంగా అలంకరించగా, విద్యార్థుల సందడితో స్కూల్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మినీ జోజో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత, భారత రాజ్యాంగ గొప్పతనం, దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ప్రపంచ దేశాల్లో భారతదేశానికి ఉన్న ప్రత్యేక ఖ్యాతి గురించి చిన్నారులకు చక్కటి సందేశాన్ని అందించారు. దేశం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన త్యాగాలను గుర్తు చేసుకోవడంతో పాటు, భవిష్యత్‌లో దేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.చిన్నతనం నుంచే పిల్లల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత, సోదరభావం, బాధ్యతాయుతమైన పౌరస్పృహను పెంపొందించాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యతో పాటు మంచి విలువలు, సంస్కారం, మానవత్వం కలిగి ఉన్నప్పుడే విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. స్వీట్స్ అందుకున్న చిన్నారులు ఎంతో ఆనందంతో కేరింతలు కొడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ఆటపాటలు, నృత్యాలతో పాఠశాల ఆవరణ మొత్తం సందడిగా మారింది. చిన్నారుల ఆనందంతో ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం వెనుక ఉన్న చరిత్ర, రాజ్యాంగ విలువలు, దేశ పౌరుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. దేశ జెండా, రాజ్యాంగం పట్ల గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొని 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో నెలకొన్న ఆనందోత్సాహాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. 80. వ.స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్వి యాదవ్ జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ జేరిపోతుల రమేష్ గౌడ్ కూరెల్లవిజయ్ పుట్టఎంకన్న గౌడ్ బక్కతట్ల వెంకన్న యాదవ్ కుకుడాల ఏడుకొండలు గంజియాదగిరి.కె .ఎల్.రవి.డబ్బికార్రాజు.వీరమల్లు నాగరాజు గౌడ్ నల్పరాజు కాశీపతి. పెరికేటి వెంకటాచారి. తదితరులు పాల్గొన్నారు

## నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ.

ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలిచి వాళ్ళ కన్నీళ్లు తుడిచి వాళ్ళ ముఖంలో సంతోషం చూసినప్పుడే స్వాతంత్ర ఫలితాలు అందరికీ అందినట్లు.

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి .



లోకల్ గైడ్ తెలంగాణ మునుగోడు. ఏప్రిల్ 15. 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు ముఖ్య నాయకులు ఈ జెండా పండుగ కార్యక్రమానికి హాజరయ్యారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జెండా ఎగిరేసి జనగణమన గీతాలపన చేశారు.. గౌరవ ఎమ్మెల్యే గారితో పాటు ప్రతి ఒక్కరు జెండాకు సెల్యూట్ చేసి గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, స్వాతంత్ర సమరయోధుల ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ప్రజా జీవితంలో ఉన్న ప్రతి ఒక్కరూ పేదలకు అండగా నిలిచి, కన్నీళ్లు తుడిచి వాళ్ళ ముఖంలో సంతోషం చూసినప్పుడే స్వాతంత్ర ఫలితాలు అందరికీ అందినట్లు అని అన్నారు..

## మాదారంలో మువ్వన్నెల జెండా రెపరెపలు.. ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసిన సర్పంచ్ ఉమా నరేష్

మల్టీపర్పస్ వర్కర్లకు దుస్తుల పంపిణీ.. పాఠశాల, ఆసుపత్రి, అంగన్‌వాడీ కేంద్రాల్లో పాల్గొన్న సర్పంచ్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 15 : సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు మాదారం సర్పంచ్ ఉమా నరేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా నరేష్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని, దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు దుస్తులను పంపిణీ చేశారు. అలాగే మాదారం ప్రాథమిక పాఠశాల, ఆసుపత్రి, అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో సర్పంచ్ ఉమా నరేష్ పాల్గొని విద్యార్థులు, సిబ్బంది, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సూర్య, పంచాయతీ సెక్రటరీ విజయ్, ఉపసర్పంచ్ మంగా, వార్డు సభ్యులు అజ్మీర శారద, రజిని, భారతి, వీరన్న, నర్సింగ్ ముని, సౌందర్యతో పాటు గ్రామ పెద్దలు కాసాని లక్ష్మీనారాయణ, గుర్రం కిట్టు, బట్టు సంగయ్య, బి. నర్సయ్య, గుర్రం నరసయ్య, తుమోజు రామ్మూర్తి, జి. నరసింహారావు, అజ్మీర్ రవి, కుర్ర శ్రీనివాస్, కోయిల శ్రీను, బానోత్ కోటి, షేక్ అమీర్, జానీ, శీను తదితర గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువజన నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సింగరేణిలో సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన సీపీఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు

స్వాతంత్ర్య పోరాట అమరవీరులకు ఘన నివాళులు.. త్యాగాల స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపు



ఖమ్మం జిల్లా, కారేపల్లి ( సింగరేణి)లోకల్ గైడ్, ఆగష్టు 15 : సింగరేణి మండలంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం కార్యాలయం వద్ద సీపీఎం జిల్లా నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, ఉద్యమకారులు చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి, పేదలు, కార్మికులు, రైతుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఎం సింగరేణి మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## సిపిఐఎం ఆఫీసు పై పోలీస్ గుండాల దాడిని ఖండిస్తున్నాం.

లోకల్ గైడ్ తెలంగాణ మునుగోడు. ఏప్రిల్ 15.నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక సుందరయ్య భవన్లో కి పోలీసులు గుండాల్లాగా ప్రవేశించి సిపిఐఎం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మహమ్మద్ సలీం పుచ్చకాయల నర్సిరెడ్డి దండంపెల్లి సత్తయ్య అవుట రవీందర్ బొల్లు రవీందర్ ల పై దాడి చేసి గుర్రంపూడ్ పోలీస్ స్టేషన్లో బంధించడాన్ని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశమ్, మండల కార్యదర్శి నలపరాజు సైదులు ఖండించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని గొప్పలు చెప్పుకుంటున్న తరుణంలో పోలీసులు స్వాతంత్రం వచ్చిన రోజునే ఆఫీసులపై దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు ఆఫీసులో ప్రవర్తించిన తీరును చూస్తే విస్మయం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో ప్రజలను రక్షించాల్సిన పోలీసులే ప్రజా నాయకుల పై దాడి చేయడం సరైనది కాదు అని విమర్శించారు. నార్కట్పల్లి ఎస్సైగా ఉన్న విష్ణు గారికి గతంలో చెప్పాము ఇప్పుడు కూడా చెబుతున్నాం మీరూ వ్యవహరించిన తీరు బాగాలేదు ఇలా ఉంటే మీరు ఉద్యోగంలో భవిష్యత్తులో కొనసాగలేరని, మీరు ఆవేశం తగ్గించుకోవాలని ప్రజల పట్ల ప్రజానాయకుల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించాలని కోరారు. పోలీసులంటే ప్రజలకు రక్షణగా ఉండాలి తప్ప పోలీసులను చూస్తే ప్రజలు ఈసడించుకునే పరిస్థితి రావద్దని అన్నారు. అరెస్టు చేసిన సిపిఐ ఎం నాయకుల్ని వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

# ఎందరో మహానీయుల త్యాగాల ఫలితమే మన భారతదేశం

స్వాతంత్రం అంటే కేవలం ఒకరోజు జరుపుకునే పండుగ కాదని దేశ ఆభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేయడం,

సమాజం పట్ల బాధ్యతగా నిలబడడమే నిజమైన స్వాతంత్ర స్ఫూర్తి

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్య భారతదేశమని, స్వాతంత్ర్యం అంటే కేవలం ఒక రోజు జరుపుకునే పండుగ కాదని, దేశ అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేయడం, సమాజం పట్ల బాధ్యతగా నిలబడటమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని అన్నారు.స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా పోషించిన పాత్రను మంత్రి గుర్తుచేస్తూ, నల్లగొండ అంటే పోరాటం, త్యాగం, తిరుగుబాటు, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం వంటి ఎందరో మహనీయుల పోరాట స్ఫూర్తి ఈ గడ్డకు గర్వకారణమన్నారు."నల్లగొండ నా ఊపిరి. మీ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు నా శ్వాస ఉన్నంత వరకు పాటుపడతా. నల్లగొండ నీటి కష్టాలు తీర్చేందుకు, అభివృద్ధి బాటలో అగ్రభాగాన నిలబెట్టేందుకు నా సర్వశక్తులు ధారపోస్తా" అని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలి ఉద్యమంలోకి వెళ్లిన విషయాన్ని గుర్తుచేస్తూ, అధికారం శాశ్వతం కాదని.. ప్రజల కోసం చేసిన పోరాటం, త్యాగమే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, సన్నబియ్యం, ఆరోగ్యం, విద్య, రహదారులు, తాగునీరు వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

### నల్లగొండ జిల్లాలో ఇప్పటి వరకు:

5.35 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.715 కోట్లు జమ 1.99 లక్షల మందికి ప్రతి నెల రూ.51.28 కోట్ల చేయూత పింఛన్లు 17,873 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 4,360 గృహాలు పూర్తి గృహజ్యోతి పథకం కింద 2.56 లక్షల కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లులు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 38,403 మంది పేదలకు రూ.119.11 కోట్లతో వైద్య సేవలు 8.73 కోట్ల ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా మహిళలకు రూ.408.20 కోట్ల ప్రయోజనం 5.42 లక్షల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ 81,279 కొత్త రేషన్ కార్డుల జారీ 6,092 కి.మీ.ల 441 రహదారుల అభివృద్ధికి రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్ల హామ్ ప్రాజెక్టులకు శ్రీకారంలి నల్లగొండ పట్టణానికి 24 గంటల తాగునీటి లక్ష్యంతో రూ.83 కోట్ల వాటర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన, అదనంగా రూ.300 కోట్ల నిధుల మంజూరులి ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం యువత కోసం రూ.20 కోట్లతో నాక్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 4 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభంనల్లగొండను కేవలం పోరాటాల గడ్డగానే కాకుండా.. అభివృద్ధిలో తెలంగాణకు ఆదర్శంగా నిలిచే జిల్లాగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు."అమరవీరుల త్యాగాల సాక్షిగా.. నల్లగొండను అగ్రభాగాన నిలబెడతానని మీ బిడ్డగా మాట ఇస్తున్నాను" అని మంత్రి అన్నారు.

## టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



లోకల్ గైడ్ తెలంగాణ. మునుగోడు. ఆగస్టు 15. నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కసిరెడ్డి శేఖర్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి , నల్గొండ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఎల్ వి.యాదవ్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, తేలు అన్న రవి, జంపాల చంద్రశేఖర్, ఎం కె ఐ సిద్దిక్, దాడి మధుసూదన్ రెడ్డి, మంద తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ పాలన లక్ష్యం

మంత్రి దామోదర రాజనర్సింహ

స్వయం సహాయక సంఘాలకు రూ.225 కోట్ల రుణాల పంపిణీ



లోకల్ గైడ్ /సంగారెడ్డి :నెహ్రూ, ఇందిరమ్మ అందించిన సంక్షేమ స్ఫూర్తితో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యతనిస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు తదితర వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు.మహిళా సాధికారతలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.225 కోట్ల విలువైన రుణాల చెక్కును మంత్రి పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడంతో పాటు, చిన్నతరహా వ్యాపారాలు, ఉపాధి కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను మంత్రి దామోదర రాజనర్సింహ ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

దేశ ప్రగతికి పునరంకితమవుదాంప్రతి పౌరుడు తన బాధ్యతను నెరవేర్చాలి

2047 విజన్ సాకారానికి యువత చురుకుగా భాగస్వాములు కావాలి

సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ సంగీత



లోకల్ గైడ్ సంగారెడ్డి :స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సముదాయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సముదాయ ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ సంగీత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంగీత మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల



సేవలను ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్మరించుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి, దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని సూచించారు. ముఖ్యంగా యువత నూతన ఆలోచనలు, నైపుణ్యాలతో ముందుకు సాగుతూ 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం లక్ష్యంగా నిర్దేశించిన విజన్‌కు అనుగుణంగా అడుగులు వేయాలని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో అధికారులు, ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని ఆమె సూచించారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు.అనంతరం విద్యార్థులకు స్వీట్లు, నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాసిపల్లి గ్రామంలో ఇరువర్గాల ఘర్షణ వాతావరణం

ఓ భూమికి సంబంధించి గ్రామ కంఠం అని ఒక్కరు పట్టా భూమి అని మరొకరు..

ఉప సర్పంచ్ మహ్మద్ హలీం వర్సెస్ యూత్ కాంగ్రెస్ లీడర్ పొట్ట శివ పోరాటం

ఈ సంఘటనలో భూ సమస్య లిముగింపుకు రెవెన్యూ అధికారుల పూర్తి సమాధానం.ఎప్పుడూలి ..









లోకల్ గైడ్ న్యూస్ 15 కొందుర్గ్ కొందుర్గ్ మండలంలోని ఉత్తరాసిపల్లి గ్రామంలో చాలా కాలం నుండి పాడుబడ్డ ఓ బావి వివాదం తీవ్ర చర్చనీయాంశంగా మారింది గ్రామ నది వీధులకు ఉన్న స్థలం ప్రభాకర్ రావు అనే గ్రామ వ్యక్తి నా పట్ట భూమి అని గ్రామ ఉపసర్పంచ్ సు అమ్మ జువాడు ఆగ్రామ గత సర్పంచ్ కుమారుడు ఆది గ్రామ కంఠం భూమి ఈ భూమి. గత డెభై సంవత్సరాలుగా గ్రామ ఖంట్టంగా నే గ్రామ ప్రజలు భావిస్తున్నారు అని గ్రామ కాంగ్రెస్ యూత్ లీడర్ పొట్ట శివ కుమార్ మండల అబివృద్ధి అధికారి కార్యాలయంలో పిర్యాదు చేశారు గ్రామ పంచాయతీ కార్యదర్శి అమ్మిన వ్యక్తి ప్రభాకర్ రావు పిలిచి సంబంధిత భూమికి ఎలాంటి ఆధారాలు లేకపోవటంతో ఇరువురు మండల రెవెన్యూ అధికారులు పిర్యాదు చేసి ఆ భూమికి సంబంధించిన అనిక్షితిని తొలగిస్తూ ఆ భూమి ప్రైవేటు వ్యక్తులదా లేక ప్రభుత్వ భూమా లేఖ గ్రామ కంఠం భూమా పూర్తి నివృత్తి చేసి గ్రామంలో సామరస్య వాతావరణ.కల్పించాలి గ్రామ నాయకులు వార్డ్ సభ్యులు ప్రజలు కోరుతున్నారు

## సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో దుబ్బ తండాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మేకల తండా బాలికల హాస్టల్‌లో పదో తరగతి ప్రథమ ర్యాంకర్ అజ్మీర సుమతికి రూ.2 వేల నగదు బహుమతి



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 15 : భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దుబ్బ తండా గ్రామపంచాయతీలో శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. దుబ్బ తండా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధికి ప్రజల సహకారంతో నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, విద్య, తాగునీటి సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

### పదో తరగతి ప్రథమ ర్యాంకర్‌కు నగదు బహుమతి :

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మేకల తండా గ్రామంలోని బాలికల హాస్టల్‌లో 2025 సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ ర్యాంక్ సాధించిన అజ్మీర సుమతిని సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ అభినందించారు. విద్యార్థినిని ప్రోత్సహించే ఉద్దేశంతో రూ.2,000 నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా సర్పంచ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్య బాబి, గ్రామపంచాయతీ సిబ్బంది, హాస్టల్ కరస్పాండెంట్, వార్డెన్, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## మంత్రి క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం(ఇందిరా భవన్)లో శనివారం నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాదం అనిల్, కార్పొరేటర్లు మామిడి కార్తిక్, అల్లి సుభాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి గార్లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సమరయోధుల త్యాగాలు యువతకు స్ఫూర్తి

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్

కొత్తూరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ఎస్బిఐ కార్యాలయం ముందర జెండా ఎగరవేసిన సుదర్శన్ గౌడ్




కొత్తూరు ఆగస్టు 15 (లోకల్ గ్రైడ్) స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మున్సిపల్ లోని ఎస్బిఐ బ్యాంక్ ఆవరణలో జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమర యోధుల



త్యాగాలతో మనకు స్వేచ్ఛ లభించిందని , వారి త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్, కమ్మరి జనార్ధన్ చారి,కరోళ్ల సురేందర్,ఆంజనేయులు గౌడ్,చిలకమర్రి నరసింహ,పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,తుప్పర రమేష్,అంజి నాయక్,ప్రవీణ్ రెడ్డి చింత సాయి తేజశ్వర్,నరసింహ గౌడ్,కొండ రెడ్డి సుమన్,అనిల్, రవి,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం(ఇందిరా భవన్)లో శనివారం నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసిలు గుమ్ముల మోహన్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాదం అనిల్, కార్పొరేటర్లు మామిడి కార్తిక్, అల్లి సుభాష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కంచర్ల ఆనంద్ రెడ్డి గార్లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జాతీయ జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు బండారి మల్లయ్య .



లోకల్ గైడ్ ఆగస్టు 15 బయ్యారం బయ్యారం సహకార సంఘంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుస్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు.మహనీయుల త్యాగాలు మరవలేనివి. బండారి మల్లయ్య సింగిల్ విండో చైర్మన్ బయ్యారం.80 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బయ్యారం సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జెండా పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం అధ్యక్షులు బండారి మల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, నాయకులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. అనంతరం అధ్యక్షులు బండారి మల్లయ్య మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను మరువలేమని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, వారి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ శాంతి, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,డైరెక్టర్లు కసనబోయిన శ్రీను, నుద్దునూరి యశోద లింగయ్య, గాడుదుల కేతమల్లు, వార్డ్ సభ్యులు పెద్దినేని శాంత, బట్టు ఉమా, మాజీ సొసైటీ చైర్మన్ తిరుమల సంజీవరెడ్డి, వార్డ్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తగిరె సత్తిరెడ్డి, ముల్కూరి వీరారెడ్డి, బత్తిని రామ్మూర్తి, నాయిని శ్రీనివాసరెడ్డి, పోలేబోయిన వెంకటేశ్వర్లు, పెద్దినేని వెంకటేశ్వర్లు, పులి మల్లయ్య, తాటి జనార్ధన్, గుగులోత్ పృధ్వి, కంకటి నారాయణ, ఏనుగుల రంజిత్, మండా రేణుక, నందిపాటి భవాని, సూర్యనారాయణ, కత్తి రాధకృష్ణ, రామగిరి వెంకటేశ్వర్లు, రైతులు సూరం రవీందర్ రెడ్డి, సుద్దపల్లి నారాయణరెడ్డి, చల్లగుండ్ల వెంకటనారాయణ, సుంకరి రజిని, రామ వెంకట మల్లు, వెంకన్న,సర్దార్, వీరన్న, మహేష్, గణేష్, యాదగిరి, సోమిరెడ్డి, సందీప్, ఐలయ్య, మునిందర్, సాయి, సొసైటీ సీఈఓ సురేందర్, సిబ్బంది, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు అయినప్పటికీ... పేద ప్రజలకు ఇంకా అభివృద్ధి, సంక్షేమ పథకాల అవసరం ఉందని,... అట్టడుగున ఉన్న ప్రజల కొరకు సంక్షేమ పథకాలు ప అందించి వారిని ఆర్థికంగా మెరుగుపరచవలసిన అవసరం ఉందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో, అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందాయని.. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తుందని రైతు భీమా రైతు బంధు పథకాలను నీరుగారుస్తుందని.. పేద ప్రజల కు చెందవలసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్ లాంటి పథకాలకు రద్దుకు ప్రయత్నిస్తుందన్నారు.పేద ప్రజల పట్ల, రైతుల పట్ల నిరుద్యోగుల పట్ల,కాంగ్రెస్ ప్రభుత్వం తన మొండి వైఖరి మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు మీకు తగిన శాస్తి చేస్తారని అన్నారు.శాసనమండలి సభ్యులు ఎం సి కోటిరెడ్డి , నల్లగొండ జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి ,మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి చిరుమర్తి లింగయ్య కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నోముల భరత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఇంకా... రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చీర పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్, మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ ముందడి సైదిరెడ్డి, నగర,మండల పార్టీ అధ్యక్షులు, బోనగిరి దేవేందర్ పర్లెడ్డి రవీందర్ రెడ్డి, అయిత గొని యాదయ్య దేప వెంకటరెడ్డి , అభిమన్యు శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్రావు, కొండూరు సత్యనారాయణ,మారగోని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల అశోక్, రత్నగిరి శ్రీనివాస్, కుందురి ప్రవీణ్ కుమార్ రెడ్డి, గోపగోని స్వాతి రాజశేఖర్, దొడ్డి రమేష్, దీప్లా నాయక్ .రావుల శ్రీనివాసరెడ్డి, జమాల్ ఖాద్రి,బొజ్జ వెంకన్న, పొనుగోటి జనార్దన్ రావు అన్వర్ పాష,, దండంపెల్లి సత్తయ్య, తవిటి కృష్ణ, బడుపుల శంకర్ ,కడారి కృష్ణయ్య,గుండెబోయిన జంగయ్య, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి,మామిడి పద్మ, యాట జయప్రద రెడ్డి, కోంద్ర స్వరూప కొప్పోలు విమలమ్మ, మర్రి రేణుక, నర్ర నిర్మల గాలి రాధిక ఝాన్సీ, జహంగీర్, పున్న వెంకన్న అలివేణు, చందు వంశీ, అల్లి శివశంకర్ కోట్ల జయపాల్ రెడ్డి, నారగోని నరసింహ, పుట్ట కోటయ్య, షబ్బీర్, నజీద్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపు ప్రారంభం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్డులో నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నడపబడుతున్న నీలగిరి మహిళా శక్తి పెట్రోల్ పంపును రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి శని వారం ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి , ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ , సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఇలకమల్ల రాంరెడ్డి


# దేవునిబండ తండా గ్రామంలో ఘనంగా 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

టీచర్ లు విద్యార్థులకు స్వతంత్ర సమర యోధుల చరిత్ర గురించి బోధించాలి

విద్యార్థులకు వాటర్ బాటిల్ అందజేత

గ్రామం అభివృద్ధి కోసం ప్రతి ఒక్క యువత ముందుకు రావాలి కృషి చేయాలి

దేవునిబండ తండా సర్పంచ్ ఎం శ్రీను




( లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఫరూక్ నగర్ మండలం దేవుని బండ బండ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా దేవునిబండ తండా గ్రామపంచాయితీ లో జండా ఆవిష్కరణ అనంతరం గ్రామ సర్పంచ్ ఎం శ్రీను మాట్లాడుతూ.. ఆనాడు ఆంగ్లేయులు వ్యాపార నిమిత్తం భారతదేశానికి వచ్చి భారతదేశంలో సంపాదన కొల్లగొట్టి భారతీయులను బానిసలుగా చేసుకొని అనేక రకాలుగా హింసిస్తున్నసందర్భంలో ఆనాడు చాలామంది భారతీయులు తిరుగుబాటు చేసి ఆంగ్లేయులను భారతదేశం నుంచి వెళ్లగొట్టడం జరిగింది ఆనాడు ప్రోరాడిన భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ చంద్రశేఖర్ ఆజాద్ నేతాజీ తమ దేశానికి స్వాతంత్రం కావాలని ప్రాణాలను అర్పించారు కానీ గత బిజెపి ప్రభుత్వంలో దేశంలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి మనిషికి మాట్లాడే హక్కు కోల్పోయే ప్రమాదం పడుతుంది రాష్ట్రాల హక్కులు కొలిచే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవర్తిస్తుంది మహిళకు భద్రత లేకుండా పోయింది యువతకు ఉద్యోగం లేకుండా పోయింది విద్యార్థులకు సరైన విద్య అందడం లేదు వైద్యరంగం క్షీణిస్తుంది ఇట్టి పరిస్థితులలో భారతదేశ ప్రజలు అందరూ ఐక్యమత్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామ్ లాల్ కార్యదర్శి గీతా వార్డు సభ్యులు జాను మారు సుధాకర్ వాలి అరుణ పాఠశాల హెచ్ఎం భాస్కర్ పెద్దలు శంకర్ జగన్ మరియు ఈశ్వర్ సూర్య నరేష్ రమేష్ పవన్ శంకర్ పాండు రాజు భాస్కర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో స్వతంత్ర్య దినోత్సవం వేడుకలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.80వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గౌరవ తెలంగాణ శాసన మండలి చైర్మన్, గుత్తా సుఖేందర్ రెడ్డి నల్గొండ క్యాంప్ కార్యాలయములో శనివారం జాతీయ పతాకన్ని ఎగురవేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాం రెడ్డి , ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతకుంట్ల రవీందర్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కార్పొరేటర్ కవిత దయాకర్, కాంగ్రెస్ నాయకులు మునాసు వెంకన్న, దుబ్బ అశోక్ సుందర్, అయితగాని స్వామి గౌడ్, శ్రీ రామదాసు హరి కృష్ణ, సూరిగి మారయ్య,గోపాల్ రెడ్డి, అంజి రెడ్డి, మైనారిటీ లీడర్ బషీర్, హన్ను,చిలక రాజు శ్రీనివాస్, మల్లయ్య, గుత్తా లింగ రెడ్డి,మాజీ టి ఎన్జీవో అధ్యక్షులు పందిరి వెంకటేశ్వర మూర్తి, ఏపీఎస్ అమరేందర్, పిఏ రాం ప్రసాద్, వెంకన్న, మొగిలయ్య,సహాదేవ్,అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించడం జరిగింది.

# శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



రాజేంద్రనగర్ ఆగస్టు 15, (లోకల్ గైడ్)బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కలిగిన రోజు పంద్రాగస్టున మనం జరుపుకొనే స్వాతంత్ర దినోత్సవ వేడుకలని గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి శంకర్ అన్నారు. 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శివరాంపల్లి వీకర్ సెక్షన్ లోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన వేడుకల్లో అయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంద్రాగస్టు మన భారతదేశానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన ఉన్న మన భారతదేశాన్ని మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి ఎందరో



మహనీయుల పోరాట పలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్దించిందన్నారు. ఈ సందర్భంగా సేవా భావంతో అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల కోసం వంట పాత్రలను ( కుక్కర్) ఆయన ప్రధానం చేశారు. అనంతరం అంగన్వాడి టీచర్ ఎం. జ్యోతి చిన్నారులకు బిస్కెట్ లు, చాక్లెట్లను పంపించేశారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల కోసం కుక్కలను సహాయం చేసిన బండారి శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయకురాలు సంగీత, కాలనీ అసోసియేషన్ నాయకులు పి వెంకటేష్, రఘు కుమార్, పి శ్రీనివాస్,చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వికసిత్ భారత్ వైపు పయనిద్దాం -- నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి






( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా షాద్నగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.వివేకానంద విద్యాసంస్థల్లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ఐక్యత, జాతీయ సమగ్రతను కాపాడుతూ ప్రతి ఒక్కరూ వికసిత్...

# గాదెపాడులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి: సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్

ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తాం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 15 : గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, బలిదానాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. ప్రతి పౌరుడు దేశ అభ్యున్నతితో పాటు గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి కోసం ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు సమన్వయంతో సహకరించాలని పిలుపునిచ్చారు.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో గాదెపాడు గ్రామపంచాయతీని మరింత అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.అనంతరం చర్లపల్లి రైతు వేదికలో సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఏఈఓ బానోత్ మహేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీయూపీఎస్ పాఠశాలలో పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ ఉపేందర్, విద్యా కమిటీ చైర్మన్ పండగ సైలజ, వీవోఏలు సంపత్ కుమార్, గిరిబాబు, వార్డు సభ్యులు కల్తీ నాగేశ్వరరావు, భూక్య వీరమ్మ, భూక్య ధనలక్ష్మి, మానకొండ జానకమ్మ, పంచాయతీ కార్యదర్శి వాంకుడోత్ కుమార్, గ్రామ పెద్దలు, ప్రజలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఎంపీయూపీఎస్ పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొందుర్గ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

భారత దేశ 80 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలో పాల్గొన పి ఏసిఎస్ చైర్మన్ తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ 15 కొందుర్గ్ కొందుర్గ్ మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బాతర దేశ 80 వ. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఉమ్మడి కొందుర్గ్ మండలం జిల్లేడు చౌదరి గూడెం మండల లోని డైరెక్టర్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు..ఈసందర్భంగా పీఏ సిఎస్ చైర్మన్ తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ నేడు మనమందరం స్వాతంత్ర్య స్వేచ్ఛ వాయువును పీల్చుతున్నామంటే ఎందరో దేశ నాయకులు అశేష హిమాచమం కాశ్మీర్ నుండి కన్య కుమారి వరకు వారి ప్రాణాలకు తృణ ప్రాయంగా అర్పించారు బ్రిటిష దొరల ఉరీకంభాలకు వారి ప్రాణాలను అర్పించారు వారి త్యాగాలకు చిరునామాగా నేడు మనం స్వేచా జీవితం గడుపు తున్నాము అని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో చైర్మన్ తుమ్మల పల్లి జితేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సంఘం కార్యదర్శి మహమ్మద్ షరీఫ్ డైరెక్టర్ మానయ్య పద్మారం వెంకటేష్ యాదవ్ ఇంకా డైరెక్టర్లు పాల్గొన్నారు..

# చదువుకు ప్రోత్సాహం!! సైకిల్ బహుమతిగా ఇచ్చిన పవన్ కళ్యాణ్!!

క్రమం తప్పకుండా బడికి వెళ్లిన చిన్నారికి సైకిల్ అందజేత:!!

బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్!!




(లోకల్ గైడ్ న్యూస్ కొందుర్గు)గంగన్నగూడ: విద్యార్థులకు చదువుపై ఆసక్తిని పెంచేందుకు మరియు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రోత్సహించడానికి బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, గ్రామానికి చెందిన 4వ తరగతి విద్యార్థిని రిషిక రోజువారీ హాజరులో ప్రతిభ కనబరిచినందుకు గాను పాపకు ఉచితంగా సైకిల్‌ను బహుమతిగా అందించారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ -- "రిషిక క్రమశిక్షణ మిగతా పిల్లలందరికీ ఆదర్శంగా నిలవాలి. ఈ సైకిల్‌ను చూసి గ్రామంలోని మిగతా విద్యార్థులు కూడా ఉత్సాహంగా, ప్రతిరోజూ బడికి వెళ్లాలనే ఉద్దేశంతోనే ఈ ప్రోత్సాహకాన్ని ఇచ్చాం. విద్యతోనే పిల్లల భవిష్యత్తు ఉజ్జ్వలంగా మారుతుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు పవన్ కళ్యాణ్ చేసిన సేవను కొనియాడారు.

# యువతలో దేశభక్తి నాయకత్వ స్ఫూర్తిని నింపిన 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వేడుకలకు హాజరైన కేశంపేట్ మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి







( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ లోని శ్రీ కాకతీయ హై స్కూల్ లో 80వ భరత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేశభక్తి క్రమశిక్షణ నాయకత్వం స్ఫూర్తిని ప్రతిబింబించేలా విద్యార్థుల భాగస్వామ్యంతో వేడుకలను ఉత్సాహభారితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పీటిసి విశాల శ్రవణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి స్వాతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రంగనాథన్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు సంస్కృతిక కార్యక్రమాలు ప్రసంగాలతో ఆకట్టుకున్నారు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత సమగ్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్యక్రమంలో వక్తలు పేర్కొన్నారు.

# కొందుర్గ్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

దేశ స్వాతంత్ర సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి ఈ స్వాతంత్య

కొందుర్గు గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్...




లోకల్ గైడ్ న్యూస్ 15 కొందుర్గ్ మనదేశ 80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కొందుర్గ్ గ్రామ పంచాయతీ లో గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి గ్రామ సంక్షేమ పథకాలు ప్రజలకు చేస్తున్న సేవలను తెలియ జేశారు దేశ స్వాతంత్ర సమరయోధులు నాడు చ్ఛేసిన పోరాటాల ఫలితంగానే నేటి ఈ 80 వ స్వాతంత్ర దినోత్సవం స్వాతంత్ర్య ఆ త్యాగ సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి మరియు ఐక్యతా స్ఫూర్తితో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ ప్రభాకర్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రమేష్ ఉప సర్పంచ్ చంద్రశేఖర్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి మరియు ఐక్యతా స్ఫూర్తితో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని సర్పంచ్ ప్రభాకర్ గారు పిలుపునిచ్చారులి

# స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశ ప్రజలందరికీ పండుగ రోజు

కొందుర్గు పిఎసిఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ని ఆవిష్కరించిన..

పిఎసిఎస్ చైర్మన్ తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి...




లోకల్ గైడ్ న్యూస్ 15 కొందుర్గ్..ఈరోజు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కొందుర్గు మండల పిఎసిఎస్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయిఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దేశ ప్రజలందరూ కలిసి ఏకతాటిపై జరుపుకునే పండుగనే స్వాతంత్ర దినోత్సవం అని తెలిపారుఆనాడు ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా నేడు దేశ ప్రజలందరూ స్వేచ్ఛ గా జీవిస్తున్నారని అఖండ భారతదేశం ప్రపంచ దేశాలతో అభివృద్ధిలో పోటీ పడుతుందని తెలిపారు కావున ప్రతి ఒక్కరం స్వాతంత్ర్య దినోత్సవం రోజున స్వాతంత్ర సమరయోధుల ను స్మరించుకోవాలని నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎజాస్ నర్సింలు,మానయ్య,తీగలపల్లి రాములు, రత్నమ్మ,నంద కుమారి, వీరన్న, జగన్మోహన్ రెడ్డి, వెంకటేష్ నారాయణ చారి, మల్లేష్ మరియు నాయకులు రాములు గౌడ్, మల్లేష్ గౌడ్, గోపాల్, అంజిరెడ్డి, శివ మహేందర్ యాదయ్య,ప్రవీణ్, బొట్టు శ్రీను,తదితరులు పాల్గొన్నారు..

# ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు టీవీ అందజేత




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 15: ఉప్పల్ ప్రెస్ క్లబ్‌కు టీవీని అందజేశారు. బీఆర్ఎస్ నాయకుడు పూడూరు జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రెస్ క్లబ్‌కు టీవీని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టుల సౌకర్యార్థం టీవీని అందించడం అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ కార్యకలాపాలకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వంగూరి వాచకం- నవరత్నాలు



1.అలసిన మనిషికి
నిద్ర ఇచ్చేను హాయి
పక్కవారి నిద్రకు
గురక చెప్పేను బాయి.

2.నామినేషన్ నాడే
నక్షత్రాలు చూపితే ఎలా
అన్నప్రాసన నాడే
ఆవకాయ పెడితే ఎలా.

3.ప్రమాదాలు
జరుగుతాయని
ప్రయాణాలు ఆపుకుంటారా
ఓడిపోతామని ఎన్నికల్లో
పోటీ చేయడం
మానుకుంటారా.

4.అవసరంలేనిదైనా
కొనిపిస్తుంది డిస్కౌంట్
అదే ఆధునిక కాలపు
ఆకర్షణీయ బిజినెస్ సీక్రెట్.

5.స్థాయికి తగినట్లు ఉండాలిగా
ఎవరికైనా నిర్ణయించే టార్గెట్లు
ఐదేండ్లోడు పక్క తడపకపోతే
ఘన విజయం సాధించినట్లు.

6.పాటించాలి
ఆజ్ఞ
చాటించాలి
ప్రజ్ఞ.

7.ఏ చేను పంటో
ఏ చేతి వంటో
నా కడుపులో మంట
స్విగ్గీ తెచ్చిన తంట.

8.మనకన్నీ ముందరే
ఉండాలంటే ఎలాగా
ముందడుగు వేశాక
వెనకడుగు ఉంటుందిగా

9.ఒళ్ళు చేసి డల్లుగుంటే
వచ్చేను చూడు ప్రయాస
కాళ్లు కదిపి నడుస్తుంటే
కలిగేను కదా కులాసా.

వంగూరి గంగిరెడ్డి
9652286270
షాద్ నగర్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# భైరంపల్లి గ్రామంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

పేదల ఆశయాలకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంఘం ఎల్ల వేళలా కృషి..





లోకల్ గైడ్ న్యూస్ 15 కొందుర్గ్.,కొందుర్గ్ మండలంలోని భైరంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యవజన సంఘం ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా సంఘం ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ యువకులు మరియు నాయకులు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. అనంతరం రాజ్యాంగ శిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.:ఐక్యత ఉ దేశభక్తి:తో గ్రామంలోని యువత, పిల్లల్లు పెద్దలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. అంబేద్కర్ ఆశయాలు: బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలో సమానత్వం, ఐక్యత మరియు పురోగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానికులకు, పిల్లలకు తినుబండారాలు మరియు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూజన సంఘం బాధ్యులు చింతకింది సిద్దు చిన్నబిక్కి శ్రీకాంత్ చిన్నబిక్కి ప్రసాద్ చిన్నబొక్కికందివవనం యాదయ్య అరుణ్కుమార్ చింతకింది రవీందర్ చిన్నబిక్కి అరుణ్కుమార్ పెద్దబొక్కి నర్సింలు చిన్నబిక్కి రమేష్ చినబిక్కి రాజు చిన్నబొక్కి భాస్కర్ , పెద్దబొక్కి చెన్నయ వంశీ కృష్ణ అజయ్ జగదీష్కుమార్ వార్డ్ సభ్యులు చిన్నబిక్కి క్రిష్ణయ్య నవనీత కందువనం రమేష్ మహమ్మద్ జహంగీర్ గ్రామ పెద్దలు, చిన్నబిక్కి చిన్నచెంద్రయా కాంధీవనం లక్ష్మయ్య పేదింటి. నర్సింలు చింతకింది నర్సింలు సురేష్ మహిళలు యువకులు మరియు ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# కాప్రా మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కాప్రా మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, సమగ్ర ప్రగతికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన పోరాటాలు, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజల ఐక్యత, సమైక్యతతో దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీసీ రవీంద్ర సాగర్, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ జోనల్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ జోనల్ కార్యాలయంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జోనల్ కమిషనర్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే, డీసీ ఉప్పల్, వివిధ విభాగాల అధిపతులు, కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రేగులగూడెంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి : సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి

గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి : అడ్డగోడ ఐలయ్య




ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగస్టు 15 : మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి, ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణతో పాటు పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆయా, పంచాయతీ కార్యదర్శి వీసాం రవికుమార్, కారేపల్లి సంత మాజీ దేవస్థానం చైర్మన్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీసాం మోతీ వీరస్వామి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి పోరాట స్ఫూర్తితో నేటి తరం దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. పంచాయతీ పాలకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు. స్వచ్ఛత, విద్య, ప్రజారోగ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. అనంతరం గ్రామ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాధాన్యతను, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల చరిత్రను వివరించారు. దేశభక్తి నినాదాలతో గ్రామ పంచాయతీ ఆవరణ మార్మోగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి వీసాం రవి కుమార్, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, గ్రామ ప్రజలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు రూ.57.05 కోట్ల సబ్సిడీతో 18,69,122 గ్యాస్ సిలిండర్లు**

**మొదటి విడత 16,243 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు చేయగా, 10,396 ఇళ్లు పూర్తి -- రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం**

**మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో రూ.326.73 కోట్ల ఆదా -- 6.14 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు**

**ఖమ్మం జిల్లాలో 2,49,454 కుటుంబాలకు రూ.257.22 కోట్ల సబ్సిడీతో గృహజ్యోతి ఉచిత విద్యుత్**

**5 నియోజకవర్గాల్లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణాలు**

**మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ**

**విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణ**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



ఖమ్మం, ఆగస్టు -- 15: లోకల్ గైడ్:2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే మహత్తరలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత:

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ క్రింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అదేవిధంగా 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని చెప్పారు. యాసంగి 2025--26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లించామని తెలిపారు

## విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం:

సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66 వేల 882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో 5వ స్థానంలో ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో మొత్తం 5 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నా మని చెప్పారు. వైరా నియోజక వర్గంలోని ఏన్కూర్, సత్తుపల్లి నియోజక వర్గంలోని తల్లాడ, పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం, మధిర నియోజక వర్గంలోని సిరిపురంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు. మధిరలో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ అనుమతులు లభించాయని, ప్రస్తుత సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## వైద్య రంగంలో ఆధునిక సదుపాయాల కల్పన:

ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ భవనాన్ని పూర్తి చేశామని చెప్పారు. జు స్కాన్, 2ఞ జుజనూ, అల్ట్రాసౌండ్, 20 వెంటిలేటర్లు, క్యాథ్ ల్యాబ్,తదితర ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వైరాలో రూ.37.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, కూసుమంచిలో రూ.45.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ.26 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

## సాగునీటి ప్రాజెక్టులతో కొత్త ఆయకట్టు:

సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పాలేరు లింక్ కాలువతో 1,38,790 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించ నున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మున్నేరు--పాలేరు లింక్ కాలువను రూ.107.65 కోట్లతో నిర్మిస్తున్నామని, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని రూ.630.30 కోట్లతో చేపట్టామని చెప్పారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు అదనపు నీరు అందించే పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపార

## పునరుత్పాదక ఇంధనానికి ప్రోత్సాహం:

బోనకల్ మండలంలోని 22 గ్రామాలతో పాటు సిరిపురం, లక్ష్మీపురం, చెరువు మాదారం, రఘునాధపాలెం, శ్రీరామగిరి, లచ్చగూడెం గ్రామాల్లో మోడల్ సోలార్ గ్రామాల అభివృద్ధికి రూ.16.04 కోట్లతో పనులు చేపట్టామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లాలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం 128 విద్యుత్ సబ్ స్టేషన్లు పనిచేస్తుండగా, అదనంగా 38 నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయగా, 9 సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఖమ్మం నగరంలో మొట్టమొదటి ఇన్‌డోర్ సబ్‌స్టేషన్‌ను రూ.6.50 కోట్లతో మంజూరు చేశామని తెలిపారు. రాజులపాలెంలో 1 మెగావాట్ సోలార్ ప్లాంట్ ప్రారంభించగా, మరో ప్లాంట్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. 27 మోడల్ సోలార్ గ్రామాల్లో రూఫ్‌టాప్ సోలార్, సౌర పంపుసెట్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. పిఎం కుసుమ్ క్రింద 1,795 మెగావాట్ల సామర్థ్యానికి ఒప్పందాలు పూర్తయ్యాయని, 379 ప్రభుత్వ పాఠశాలల్లో 1,768 కిలోవాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## మహిళా సాధికారతకు భారీగా ఆర్థిక సహాయం:

ఇందిరా మహిళా డెయిరీ పైలట్ ప్రాజెక్టు క్రింద మధిర నియోజకవర్గంలోని 5 మండలాల్లో తొలి దశలో రూ.2 కోట్ల వ్యయంతో 125 యూనిట్లకు రెండు పాడి గేదెల చొప్పున మంజూరు చేశామని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం 3,239 మహిళా సంఘాలకు రూ.330.69 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, 409 సంఘాలకు రూ.12.05 కోట్ల స్త్రీనిధి రుణాలు, 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీలేని రుణాలు, 3,609 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు రూ.66.67 కోట్ల రుణాలు అందించామని తెలిపారుసంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా

రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీని ప్రారంభిస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు 18,69,122 గ్యాస్ సిలిండర్లను రూ.57.05 కోట్ల సబ్సిడీ భరిస్తూ రూ.500కే పంపిణీ చేశామని తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు తొలి విడతలో 16,243 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 10,396 ఇళ్ల నిర్మాణం పూర్తైందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులకు రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. రెండో విడతలో 7,800 కొత్త ఇళ్లు, 2,600 పైకప్పు మార్పిడి గృహాలు కలిపి మొత్తం 10,400 గృహాలు అందించనున్నట్లు తెలిపార.

## 96 సంవత్సరాల తర్వాత భూముల రీ-సర్వే

తెలంగాణలో భూముల సరిహద్దుల వల్ల ఏర్పడుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా దాదాపు 96 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం రీ-సర్వే ప్రక్రియ చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తిరుమలాయ పాలెం మండలం కాకరవాయిలో 3,791.38 ఎకరాలు, సత్తుపల్లి మండలం బేతుపల్లిలో 11,782.09 ఎకరాలు, కూసుమంచి మండలం భాగవత్‌వీడులో 1,258.17 ఎకరాల్లో రీ-సర్వే కొనసాగుతోందని చెప్పారు. జిల్లాలోని 70 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రూ.201.76 కోట్ల అంచనా వ్యయంతో 4,678 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయగా 3,550 పనులు పూర్తి చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం ఆర్అండ్‌బీ సర్కిల్ పరిధిలో 2,245.68 కిలోమీటర్ల రహదారులతో పాటు రూ.3,169.39 కోట్ల అంచనా వ్యయంతో 179 అభివృద్ధి పనులు మంజూరు కాగా, 68 పనులు పురోగతిలో, 13 పనులు పూర్తయ్యాయని చెప్పారు. హ్యామ్ క్రింద రూ.1,227.13 కోట్లతో 37 రహదారి పనులు, రూ.180 కోట్లతో మున్నేరు తీగల వంతెన, రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ.1,583 కోట్లతో కోదాడ-- ఖమ్మం ఎన్హెచ్-365ఏ నాలుగు వరుసల రహదారి నిర్మాణం 100 శాతం పూర్తయిందని, ఖమ్మం--దేవరపల్లి ఎన్ హెచ్-365 బిజిలో ప్యాకేజీ--1 పనులు 99 శాతం, ప్యాకేజీ--2, 3 పనులు 100 శాతం పూర్తయ్యాయని చెప్పారు. రూ.678 కోట్లతో వరంగల్--ఖమ్మం ఎన్హెచ్-163జి నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణటీజీ ఐపాస్ ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.577.74 కోట్ల పెట్టుబడితో 1,836 మందికి ఉపాధి కల్పించే 153 పరిశ్రమలకు సంబంధించిన 319 అనుమతుల దరఖాస్తులు. క్రీడా రంగంలో ఖమ్మం క్రీడాకారుల ప్రతిభ2025--26లో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో 24, రాష్ట్ర స్థాయిలో 314 పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సీఎం కప్--2026లో జిల్లా నుంచి 510 మంది రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని 72 పతకాలు సాధించారని చెప్పారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం ముగింపు దశకు చేరుకుందని, మధిర మినీ స్టేడియం అభివృద్ధికి రూ.5.50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికఖమ్మం ఖిల్లాకు రూ.15 కోట్లతో రోప్‌వే, పర్యాటక సౌకర్యాల అభివృద్ధికి పాలేరు సరస్సుకు రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువుకు రూ.6 కోట్లు, మామునూరు పేట చెరువుకు రూ.9 కోట్లు మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని లేక్, మాటూరు, చిరుమర్రి, ముత్తారం, కలకోట ట్యాంక్‌బండ్ లు, బయ్యారం లేక్ అభివృద్ధికి రూ.30.60 కోట్లు మంజూరు చేసి పనులు దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు. ఖమ్మం నగరంతో పాటు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధిఅమృత్ పథకం క్రింద ఖమ్మం నగరంలో రూ.229.08 కోట్లతో త్రాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి 75,318 గృహాలకు నల్లా కనెక్షన్లు, 25 నీటి నిల్వ ట్యాంకుల ద్వారా సురక్షిత త్రాగునీరు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 2024లో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.15 కోట్లతో పనులు చేపట్టి 60 శాతానికి పైగా పూర్తి చేశామని చెప్పారు. రహదారులు, డ్రైన్లు, పార్కులు, పారిశుధ్యం తదితర అభివృద్ధి పనులకు రూ.75 కోట్లు, త్రాగునీటి మౌలిక సదుపాయాలకు రూ.11 కోట్లు, ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ.1.84 కోట్లు కేటాయించి పనులు చేపట్టామని తెలిపారు. మధిరలో టియుఎఫ్ఐడిసి ద్వారా రూ.128 కోట్లతో భూగర్భ మురుగు కాలువల వ్యవస్థ, 4 ఎస్టీపీ లు, 102 కిలోమీటర్ల సీవర్ లైన్ల నిర్మాణం చేపట్టగా ఇప్పటికే 60.40 కిలోమీటర్ల పైప్‌లైన్, 2,245 మ్యాన్‌హోల్స్, 777 ఇన్‌స్పెక్షన్ ఛాంబర్లు పూర్తయ్యాయని చెప్పారు. అమృత్--2.0 క్రింద మధిరలో రూ.17.09 కోట్లతో మంచినీటి పథకం, రూ.15 కోట్ల నగరాభివృద్ధి పనులు 88 శాతం పూర్తయ్యాయని తెలిపారు. వైరా మున్సిపాలిటీలో అమృత్--2.0 క్రింద రూ.26.87 కోట్లతో త్రాగునీటి పథకం, రూ.6 కోట్లతో ప్రధాన వర్షపు నీటి కాలువ,రహదారి అభివృద్ధి, రూ.4.75 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. .కల్లూరు మున్సిపాలిటీలో నగరాభివృద్ధి పథకం క్రింద రూ.15 కోట్లతో 34 పనులు చేపట్టగా, రూ.1.50 కోట్లతో 4 పనులు పూర్తయ్యాయని, రూ.13.50 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు..అనంతరం ఫ్రీడమ్ ఫైటర్స్ వేపల వెంకట సుబ్బారావు, గాదె సుగుణ రావు, పుచ్చకాయల రామయ్య, ఎస్.కె. జాన్ మహ్మద్, పంతంగి రాజేశ్వరి, మేడిపల్లి భవానీదేవి, ఆళ్ళ సీతారామయ్య, కె. స్వరాజ్యం, మందపల్లి శశిరేఖమ్మలను ఉప ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయిస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లిఅభినవ రుద్ర స్కూల్, కెపిఎం స్కూల్, ఏజిహెచ్ఎస్, గొల్లగూడెం, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆసక్తిగా తిలకించి వారి ప్రతిభను అభినందించారు.

ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన:

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శకటాలను ఏర్పాటు చేశాయి. హౌసింగ్ శాఖ, పౌర సరఫరాల శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, డిఆర్డిఏ., రవాణా శాఖ, అటవీ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలను పరిశీలించి సంబంధిత అధికారులను అభినందించారు. అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, పోలీసు, స్వాతంత్ర్య సమర యోధులు, వారి కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి మరియు మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు




మెదక్ ఆగస్టు 15( లోకల్ గైడ్ )మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగారాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. . ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. పాఠశాలల చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి వివేక్ వెంకట స్వామి ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వతంత్రం సిద్ధించింది -ఐక్యత రెసిడెన్సీయల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. వెంకటేష్.

రాజేంద్ర నగర్ ఆగస్టు 15, ( లోకల్ గైడ్ ): ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటల ఫలితంగా మన భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని ఐక్యత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. వెంకటేష్ అన్నారు. శనివారం శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో ఐక్యత రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 80వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులు పి. వెంకటేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. స్వతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డి. ఆంజనేయులు, ఎన్. షేఖర్, రామాకాంత్, సిద్ధం శ్రీనివాస్, శ్రీధర్, ప్రభాకర్, టి. నర్సింహా, దురేందర్, పాండురంగరావు, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్, నర్సింహా కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గేట్ కారేపల్లిలో ఘనంగా 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

దేశభక్తి చాటుతూ జాతీయ జెండాకు ఘన నివాళి

సర్పంచ్ పూసం ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు -- పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు గుడిపూడి తిరుమల రావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, ఆగష్టు 15 : గేట్ కారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 80వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పూసం ఎల్లయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కె. అనూష సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు గుడిపూడి తిరుమల రావు ముఖ్య అతిథిగా హాజరై వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగ నిర్మాణం, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతంలో రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతల గురించి కార్యక్రమంలో పాల్గొన్న వారికి వివరించారు. దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.సర్పంచ్ పూసం ఎల్లయ్య మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఐక్యతతోనే పంచాయతీ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుధ్యం, విద్య, తాగునీరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు గుడిపూడి తిరుమల రావు మాట్లాడుతూ.. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గేట్ కారేపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ ఉపసర్పంచ్ కందుల శ్రీనివాసరావు (సామెల్), పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ మహిళలు, యువత, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. జాతీయ జెండా రెపరెపల మధ్య నిర్వహించిన వేడుకలు గ్రామస్తుల్లో దేశభక్తి, ఐక్యతా భావాన్ని మరింత పెంపొందించాయి.

## సామాజిక న్యాయం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్. నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత.




లోకల్ గైడ్ తెలంగాణ . మునుగోడు .ఆగస్టు 15.80 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్ టీటీడీ కళ్యాణ మండపం ఎదురుగా జాతీయ జెండాను నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య రావడానికి ఆనాటి కాంగ్రెస్ మహనీయుల పోరాటాన్ని గుర్తుకు చేస్తూ నేడు మనం అభివృధి పథంలో ఉన్నామంటే ఆనాటి ప్రధాని నెహ్రూ దురదృష్టి కారణమన్నారు. దేశం ఆర్థిక సామాజిక న్యాయ రంగాల ఫలితాలను పేదలకు అందజేసిన ఘనత కాంగ్రెస్కు దక్కిందన్నారు. దేశభక్తి త్యాగాలు కాంగ్రెస్కు సొంతమని నేడు బిజెపి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరమన్నారు. దేశ సంపాదనను అంబానీలకు ఆదానిలకు దోచిపెడుతున్న బిజెపి నకిలీ దేశభక్తులు అని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షులు జిల్లాపల్లి పరమేష్, ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ముంతాజ్ అలీ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల రవీందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి పగిళ్ల రాజు, చర్ల పెల్లి గౌతమ్,చింతమల్ల వెంకయ్య, ఎండి అజీజ్, ఎండి ఫిరోజ్ ఖాన్, పగిళ్ల శివ,శ్రీనివాస్,మట్టపల్లి నాగరాజ్,గుడిపాటి శివ, వవిల్ల దేవదాస్, సచిన్,వినీత్,శరత్,మంజునాథ్,నవీన్,బాలు, తదితరులు పాల్గొన్నారు .

## అక్షర స్కూల్లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ఆగస్టు 15: ( లోకల్ గైడ్ )తుర్కపల్లి, ఆగస్టు 15: అక్షర అప్పర్ ప్రైమరీ స్కూల్లో 80వ



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ జంగిటి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, మంచి పౌరులుగా ఎదిగి దేశ సేవ చేయాలి" అని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని సూచించారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ఉపన్యాసాలతో ఆకట్టుకున్నారు. క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరెస్పాండెంట్ శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సంతోష్ కుమార్, బింగి క్రిష్ణ, ఉపాధ్యాయినులు సంతోషి, రాధ, రామలీల, లత, ఉష శ్రీ, శ్రావణి, సంగీత, సుప్రియ, శిరీషతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్రశాసనసభ పతి గడ్డం ప్రసాద్ కుమార్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా :వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, విచ్చేసి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్ పి స్నేహ మెహర గార్లతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ,పశు సంవర్ధక,ఉద్యాన వన శాఖ,అటవీ, విద్యా, వైద్యారోగ్య, ఇందిరమ్మ ఇండ్లు,మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ,రోడ్డు రవాణా సంస్థ,ట్రాన్స్ పోర్ట్ తదితర శాఖల స్టాల్స్ ను సందర్శించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పోలీసులకు ప్రశాంషా పత్రాలు బహూకరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు రూ . 179,18,32,000 వడ్డీ లేని రుణాలు చెక్ అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుక సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు, చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. దేశ భక్తి ఉట్టి పడేలా సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు.కే జి బి వి వికారాబాద్, ,సంగం లక్ష్మి బాయి ,జవహర్ లాల్ బాల కేంద్రం , జాడ్ పి ఎచ్ ఎస్ గర్ల్స్, టి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్, బాయ్స్, అనంతగిరి పల్లి, ట్రైబల్ వెల్ఫేర్, మహాత్మా జ్యోతి బాపులే బాలికల పాఠశాల, విద్యార్థినులు, చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి ప్రసాద్ కుమార్ , ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికలను అందజేశారు.ఈ వేడుకల్లోఅదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, వెంకటాచారి ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్ , అటవీ శాఖా అధికారి ,ఎస్ ఎఫ్ సి రంగ రాజు, ఆర్డీఓ వాసు చంద్ర, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది,ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు చిరు బహుమతులు

**మండల టాపర్లను అభినందించిన 3వ వార్డు మెంబర్ సోమల్ల కరుణాకర్**

తుర్కపల్లి, ఆగస్టు 15:( లోకల్ గైడ్ )80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పడాల హైస్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తుర్కపల్లి 3వ వార్డు మెంబర్ సోమల్ల కరుణాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన తాటికొండ వైష్ణవి (తండ్రి: బాలరాజు), మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన షేక్ నాజియా (తండ్రి: ఇంతియాజ్)లను అభినందించారు.అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన పోకనాటి గౌతమి (తండ్రి: వీరబాబు)ను సైతం అభినందించారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో సోమల్ల కరుణాకర్ తన వంతుగా చిరు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా తోటి విద్యార్థుల్లో కూడా చదువుపై ఆసక్తి, పోటీతత్వం పెరుగుతుందని అన్నారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘోర అవమానం!

**- స్వాతంత్ర్య దినోత్సవం రోజున అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసే నాయకుడే కరువా?**

**- అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించని ప్రజా, సామాజిక, దళిత సంఘాల నాయకులు**

**- తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న స్థానికులు.**



లోకల్ గైడ్ /తాండూర్: దేశం మొత్తం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మునిగిపోయిన వేళ.. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కనీసం పూలమాల వేసి నివాళులర్పించే నాయకుడు కూడా లేకపోవడం తీవ్ర విచారకరమైన ఘటనగా మారింది.దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం ఫలితంగానే నేడు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించగలుగుతున్నారు. అటువంటి మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను స్మరించుకోవాల్సిన స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయన విగ్రహం వద్ద నివాళు లర్పించేందుకు ఒక్క ప్రజా సంఘం, సామాజిక సంఘం లేదా దళిత సంఘం నాయకుడు కూడా ముందుకు రాకపోవడం పట్ల పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాజ్యాంగ హక్కులను అనుభవిస్తూ.. రాజ్యాంగ నిర్మాతను విస్మరించడం ఎంతవరకు సమంజసం? అనే ప్రశ్నలు ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారాయి.అంబేద్కర్ పేరు రాజకీయ అవసరాలకు మాత్రమే వినియోగించడం కాకుండా, ఆయన ఆశయాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు పేర్కొంటున్నారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే సంఘాలు, నాయకులు కనీసం స్వాతంత్ర్య దినోత్సవం రోజైనా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించకపోవడం బాధాకరమని అంటున్నారు."హక్కులు కావాలి.. స్వేచ్ఛ కావాలి.. సమానత్వం కావాలి అని కోరుకునే మనం, ఆ హక్కులకు రాజ్యాంగపరమైన భరోసా కల్పించిన మహనీయుడిని మాత్రం ఎందుకు విస్మరిస్తున్నాం?" అనే ప్రశ్నకు సమాజం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేకపోవడం కేవలం ఒక విగ్రహాన్ని నిర్లక్ష్యం చేయడం కాదు.. రాజ్యాంగ విలువలను, సామాజిక న్యాయ స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన సందర్భంలో చోటుచేసుకున్న విషాదకరమైన నిర్లక్ష్యంగా పలువురు అభివర్ణిస్తున్నారు.రాజ్యాంగ నిర్మాతను గౌరవించడం అంటే కేవలం జయంతి రోజున పూలమాల వేయడం కాదు.. ఆయన అందించిన రాజ్యాంగ విలువలను నిత్యజీవితంలో గౌరవించడం అని అంటున్నారు.

## క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 15 : దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి భవేష్ మిశ్రా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ట్రైనీ కలెక్టర్ సురేష్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, కలెక్టరేట్ ఏ.ఓ బాలరాజు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 34వ డివిజన్‌లో ఘనంగా జాతీయ త్రివర్ణ పతాకావిష్కరణ...




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 15 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ బోధన్ రోడ్‌లోని 34వ డివిజన్‌లో మాదిగ సంఘం ఆధ్వర్యంలో జాతీయ త్రివర్ణ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాదిగ సంఘం అధ్యక్షులు టి. హరికృష్ణ, 34వ డివిజన్ ఎంఐఎం పార్టీ ఇన్‌చార్జి టి. భాగ్యలక్ష్మి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ మహ్మద్ షకీల్ అహ్మద్ ఫాజిల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి దేశభక్తి, ఐక్యత, సమానత్వం వంటి విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాదిగ సంఘం ప్రతినిధులు, మహిళా మండలి సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.అనంతరం మహ్మద్ షకీల్ అహ్మద్ ఫాజిల్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ముందుగా అందజేయలేకపోయినా, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి సంబంధిత నోటీసులు అందిన వెంటనే ప్రజలు తమ వద్ద ఉన్న ఆధారాలు, పత్రాలను సమకూర్చి అధికారులకు అందజేయాలని సూచించారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, సమస్యలు ఎదురైన సందర్భంలో వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.34వ డివిజన్ ఎంఐఎం పార్టీ ఇన్‌చార్జి టి. భాగ్యలక్ష్మి డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తారని షకీల్ అహ్మద్ ఫాజిల్ పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ఎంఐఎం పార్టీ నాయకులు, ప్రతినిధులు అండగా ఉంటారని ఆయన తెలిపారు. డివిజన్‌లో ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో టి. బాబు, పల్లె సాయికుమార్, మహేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాదిగ సంఘం ప్రతినిధులు, మహిళా మండలి సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

దేశభక్తిని చాటిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఎంతో అట్టహాసంగా, పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.జాతీయ పతాకావిష్కరణ అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది, ప్రజలను కలుసుకుని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు,సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శనస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసీడీఎస్ తదితర శాఖలకు సంబంధించిన శకటాలను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు తిలకించారు.అనంతరం పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలను అధికారులు మంత్రికి వివరించారు.ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రాలుజిల్లా పరిపాలనలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా అధికారులు, సిబ్బందికి, జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ వై. నితిన్, ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఈ సందర్భంగా ప్రశంసాపత్రాలు అందజేశారు.స్వయం సహాయక సంఘాలకు భారీగా ఆర్థిక సహాయంమహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంలో భాగంగా గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు రూ.261.52 కోట్లు విలువైన చెక్కులను అందజేశారు. దేశభక్తిని చాటిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలుస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతిభింభించేలా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.కేజీబీవీ మహేశ్వరం, ఏవీఎన్ ఇంటర్నేషనల్ స్కూల్, టీఎస్ మోడల్ స్కూల్ నేదునూర్, వివేక విద్యా భారతి ఆమనగల్, జడ్‌పీహెచ్ఎస్ తుక్కుగూడ తదితర విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. చిన్నారులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్. రెడ్డి, శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి, చంద్రా రెడ్డి, శంషాబాద్ డీసీపీ బి. రాజేష్, జిల్లా రెవెన్యూ అధికారి శారదాదేవి, కలెక్టరేట్ ఏఓ సునీల్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


# త్యాగధనుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి జిల్లా ఎస్పీ వినీత్



నారాయణపేట ఆగస్టు15: నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకునిశనివారం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నారాయ ణపేట జిల్లా ప్రజలకు, జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూఎందరో స్వాతంత్ర్య సమరయో ధులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేయడం వల్లే నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛా వాయు వులు పీలుస్తూ స్వతంత్రంగా జీవిస్తున్నా రని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకో వాలని సూచించారు.స్వాతంత్ర్యసమరయోధుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశ సేవకు కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ప్రజా సేవే పోలీసుల ప్రధాన లక్ష్యంజిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ అభినందించారు. ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో మరింత సమర్థవంతంగా పనిచేసి నారాయణపేట జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, నిజాయితీతో, క్రమశిక్షణతో నిర్వర్తించా లని తెలిపారు. ప్రజల సమస్యలను సానుభూతి తో విని, వారికి చట్టపరంగా తక్షణ సహాయం అందిస్తూ ప్రజల ఆదరాభిమానాలను పొందాలని సూచించారు.తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్న పోలీస్ వ్యవస్థగా మంచి గుర్తింపు పొందిందని ఎస్పీ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఆధునిక సాంకేతికతను పూర్తిస్థాయి లో అలవర్చుకుని విధుల్లో సమర్థవంతంగా వినియో గించుకోవాలని సూచించా రు.సైబర్ నేరాలు, ఆధునిక నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తున్నందున పోలీస్ సిబ్బంది ఎప్పటిక ప్పుడు కొత్త సాంకేతికత, ఆధునిక పోలీసింగ్ విధానాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.పోలీసులు ప్రజలకు చేరువగా ఉంటూ, ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తిం చాలని ఎస్పీ సూచించారు. ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం, వారి సమస్యలను పరిష్కరించ డం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.ప్రతి ఉద్యోగి తన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిం చాలని, పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా పనిచేయాలని ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, డీఎస్పీ నల్లపు లింగ య్య, ఆర్ఐలు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎ బి వి పి ఆధ్వర్యంలో జెండా పండగ



నారాయణపేట ఆగస్టు 15: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో శనివా రం స్థానిక సెంటర్ చౌక్ లో అంగరంగ వైభవంగా 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మంజుల పూజా కార్య క్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యు లు నాగురావు నామాజీ పాల్గొన్నారు. నారాయణ పేట పట్టణ ప్రజలు విద్యార్థు పాల్గొని ఈ కార్యక్రమంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని జిల్లా కన్వీనర్ నరేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ దేశం పట్ల దేశానికి స్వాతం త్రం తెచ్చిన స్వతంత్ర వీరులను ప్రతిరోజు స్మరిం చుకుంటూ వారి యొక్క అడుగుజాడల్లో నడవాలం టే జాతీయ భావాజాలను ప్రతి ఒక్కరు నింపుతూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్క యువత ఈ ముందుండి నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ,ఇంతియాజ్, చరణ్ రెడ్డి, రోహిత్, తరుణ్, మనీ, యశ్వంత్, చరణ్, సంతోష్, రవి, నితిన్, కళాశాల కార్యకర్తలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్ర మం విజయవంతం చేశారు.

# సిటిజన్ క్లబ్ లో ఘనంగా పంద్రాగస్టు వేడుక



నారాయణపేట ఆగస్టు 15: నారాయణపేట సిటిజన్స్ క్లబ్ లో శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి నాగురావు నామాజీ జండా ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ ఎందరో త్యాగధనుల త్యాగాలతో దేశానికి స్వాతంత్రం లభించి నేడు స్వేచ్ఛా వాయువు పీల్చు కుంటున్నామని అన్నా రు.వారి స్ఫూర్తి తో దేశం పురోగతి కోసం కంకణ బద్ధలు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వెంకటయ్య,మనోహర్ గౌడ్,తాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సాకరే సేవలు చిరస్మరణీయం..బిజెపి



నారాయణపేట ఆగస్టు 15 నారాయణపేట మున్సిపల్ మాజీ చెర్మెన్ రామచంద్ర సాకరే వర్ధంతి సందర్భంగా 2నిమిషాలు మౌనం పాటించి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర,జిల్లా,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం



నారాయణపేట ఆగస్టు 15: నారాయణపేట బిజెపి జిల్లా కేంద్ర కార్యాలయంలో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యు లు నాగురావు నామాజి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి , ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామ య్యాగౌడ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా అత్యయాదవ్ వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,కేంద్ర ప్రభుత్వ న్యాయవాది సభ్యులు రఘువీర్ యాదవ్, కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజి, మైనార్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహబూబ్ అలీ, బీజేపీ సీనియర్ నాయకులు బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు,బి జె వై ఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ పురస్కారం అందుకున్న కాకర్ల



నారాయణపేట ఆగస్టు 15:హౌజింగ్ బోర్డు కార్పొరేషన్ లొ సేవలు అందించినందుకు కాకర్ల భీమయ్య స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా సేవా పురస్కారం అందుకున్నారు.గత 40సంవత్సరాల నుండి జూనియర్ అసి స్టెంట్ ఉద్యోగిగా ప్రభుత్వనికి తనవంతుగా సేవలు అందించి నందుకు సేవలను గుర్తిస్తూ శనివారం పరేడ్ గ్రౌండ్ లొ జరిగిన అవార్డుల కార్యక్రమంలొ భాగంగా కాకర్ల భీమాయ్య కు రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి,కలెక్టర్ సి హేచ్ ప్రియాంక చేతుల మీదుగా ప్రసంశా పత్రం అందించి సత్కరించారు.అనంతరం మంత్రి శ్రీహరి మాట్లాడుతు తాను మక్తల్ సర్పంచ్ గా ఉన్నప్పుటి నుండి కాకర్ల భీమయ్య హౌసింగ్ కార్పొరేషన్ లొ విధులు నిర్వర్తిస్తూ వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తూ న్నందుకు ప్రభుత్వం గుర్తిస్తూ పురస్కారం అందుకోవడం గర్వకారణం అభినందించారు.

# బి ఆర్ ఎస్ కార్యాలయం లో జెండా పండగ



నారాయణపేట ఆగస్టు 15:నారాయణపేట జిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు విజయ్ సాగర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ త్యాడదనుల స్ఫూర్తిని అందరూ అనుసరించి దేశ పురోగతికి పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ ఆధ్వ ర్యంలో స్వతంత్ర వేడుకలు



నారాయణపేట ఆగస్టు 15:నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట ఆగస్టు 15:80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనా న్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకో వాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభి వృద్ధి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచే యాలని సూచించారు.ప్రభుత్వ అధికారులు, సిబ్బందిబాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు కలెక్టర్ నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, డీఆర్ఓ రాజేశ్వరి, డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, ఏవో అనిల్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి రషీద్, కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.క్యాంపు కార్యాలయం, జెడ్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణఅంతకుముందు జిల్లా కలెక్టర్ ప్రియాంక తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్క రించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోనూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## సత్తుపల్లిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



సత్తుపల్లి , ఆగస్టు 15: లోకల్ గైడ్:పట్టణంలోని ద్వారకాపురి కాలనీ రోడ్ నెంబర్ 07లోని ఎమ్మెల్యే కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బంది,సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ నినాదాలతో హోరెత్తిన వీధులు
- పాత తరం నాయకుల పోరాటాలను విద్యార్థులకు తెలియజేయడమే లక్ష్యం
- అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతాం
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు




చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :స్థానిక శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ సత్యనారాయణ పాఠశాల మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు చేతుల్లో త్రివర్ణ పతాకాలు పట్టుకుని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. “భారత్ మాతా కీ జై”, “వందేమాతరం” అంటూ చేసిన నినాదాలతో గ్రామ వీధులు మారుమోగాయి. విద్యార్థుల ఉత్సాహం గ్రామస్తులను ఆకట్టుకుంది. పాఠశాల డైరెక్టర్ లిఖిత మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు. స్వాతంత్ర్య సమరయోధుల దృఢ సంకల్పం, పోరాట స్ఫూర్తిని నేటి తరం విద్యార్థులకు తెలియజేస్తూ, వారిలో శారీరక, మానసిక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అరుణ మాట్లాడుతూ విద్యార్థులను కేవలం చదువుకే పరిమితం చేయకుండా అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులను భావి భారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్తులు తమ పాఠశాలను ఆశీర్వదించి, తమ పిల్లలను పాఠశాలలో చేర్పించి ప్రోత్సహించాలని కోరారు. రాజేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం విజయవంతం కావడానికి ఉపాధ్యాయులు రమేష్, శ్రీదేవి, ప్రమీల, శ్రావణి, పూజ, శైలజలు సహకరించారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు:

జాతీయ జెండాను ఆవిష్కరించిన టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్




లోకల్ గైడ్ మదీనాగూడ :దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) ఇంచార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదీనాగూడలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద, అలాగే మక్తా మహబూబ్‌పేట్ చౌరస్తాలో ఆయన జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల సుదీర్ఘ పోరాటాలు, లెక్కలేనన్ని ప్రాణ త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తుచేశారు. దేశ విముక్తి కోసం పోరాడిన అమరవీరులందరికీ ఈ సందర్భంగా ఆయన పాదాభివందనాలు సమర్పించారు. దేశభక్తిని చాటుతూ ప్రతి ఒక్కరూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండె దయానంద్, సురేష్ శంకరొళ్ల, గుండె లక్ష్మి, ప్రభు, విష్ణు, కుమార్, మురుగేసన్, ప్రవీణ్‌లతో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, టీఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




ఖమ్మం,ఆగస్టు15: లోకల్ గైడ్:ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ మహ్మద్ ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం మరియు రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత విద్య, విజ్ఞానం మరియు దేశభక్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నాగుల్ల దీపక్ చౌదరి ,కామర్తపు మురళి, పాకాల శేషగిరి, మాదూరి సైదారావు, రంగారావు శెట్టి, కొసూరి ప్రసాద్, భాజా మురళి నారాయణ తదితరులు, గ్రంథాలయ సంస్థ సిబ్బంది సంతోష్ కుమార్, భాస్కర్ రావు, బాబు, వెంకటేశ్వర్లు, కోటేశ్వర్ రావు, విజయకుమారి, అలాగే పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్యదర్శి పాల్గొన్నారు.అనంతరం ఆర్‌డిబి అతిథి గృహం వద్ద కూడా చైర్మన్ శ్రీ మహ్మద్ ఖాదర్ బాబా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## దేశభక్తి, కర్తవ్యనిష్ఠతో ప్రజల భద్రతకు పోలీస్ శాఖ రక్షణ

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా :వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీవో )లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ గారు జాతీయ జెండాను ఎగురవేసి, పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వికారాబాద్ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం అపారమైన త్యాగాలు చేసి, తమ ప్రాణాలను సైతం అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులకు ఆమె ఘన నివాళులు అర్పించారు.సమాజాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.... మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం అంకితభావంతో విధులు నిర్వర్తించాలి" అని అన్నారు.వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాల కట్టడి, రోడ్డు భద్రత మెరుగుదలతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజలకు పోలీస్ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని ఎస్పీ గారు తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది క్రమశిక్షణ, నిజాయితీ, జవాబుదారితనం మరియు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. సేవా పతకాల ప్రదానం అనంతరం జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ విధుల నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవా పతకాలను ప్రదానం చేసి, వారి విజయాన్ని అభినందించారు.సేవా పతకాలు అందుకున్న వారిలో ఎం చందర్ ఏ ఆర్ ఎస్ ఐ 2340, ఆర్ వెంకటయ్య ఏ ఆర్ హెచ్ సి 6693,రాములు ఏ ఆర్ ఎస్ 3489, ఎండీ హఫీజ్ ఏ ఆర్ టి సి 2627 ఉన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, ఏ ఆర్ డి ఎస్ పి వీరేష్, డి ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగార్జున, ఆర్ ఐ నాగరాజు, ఎస్ఐలు, మినిస్టీరియల్ సిబ్బంది, పోలీస్ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశిష్ట మహిళా రత్న
## అవార్డు అందుకున్న మధిర ఆదరణ ఫౌండేషన్ నిస్సి

విశిష్ట మహిళ కు దక్కిన అరుదైన గౌరవం



మధిర,ఆగస్టు25: లోకల్ గైడ్:భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభసందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ శ్రీ తేజోద్భవం సేవా ట్రస్ట్ఆధ్వర్యంలో సమాజ సేవలో విశేష కృషి చేసిన పలువురు మహిళలకు 'మహిళా సేవా రత్నం'అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ శ్రీమతి పోతుల సునీతగారి చేతుల మీదుగా, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గాయత్రిగారి పర్యవేక్షణలో అవార్డులను అందజేశారు.సామాజిక సేవ, రక్తదానశే అనాథ మృతదేహాల అంత్యక్రియలు నిర్వహించడం, ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహారాన్ని పేదలకు పంచడం మరి ముఖ్యంగా ఆదరణ వృద్ధుల ఆశ్రమం స్థాపించి ఎందరో కో అభాగ్యులకు అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పించి వారికి ప్రేమని పంచడం చైతన్య కార్యక్రమాల్లో నిరంతరం శ్రమిస్తూ సమాజానికి ఆదర్శంగా ఈ ప్రతిష్ఠాత్మక 'మహిళా సేవా రత్నం' అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోతుల సునీత గారు మాట్లాడుతూ.... "మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు వస్తూ, సామాజిక సేవా రంగంలో కూడా తమ ప్రత్యేకతను చాటుకోవడం అభినందనీయం. నిస్సి చేస్తున్న సేవలకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషకరం" అని కొనియాడారు.అవార్డు గ్రహీత నిస్సి ని పలువురు ప్రముఖులు మరియు స్థానికులు అభినందించారు. తమ సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించిన శ్రీ శ్రీ తేజోద్భవం సేవా ట్రస్ట్ నిర్వాహకులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## భైరంపల్లి గ్రామంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

పేదల ఆశయాలకు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంఘం ఎల్ల వేళలా కృషి..



లోకల్ గైడ్ న్యూస్ 15 కొందుర్గ్.,కొండుర్గ్ మండలంలోని భైరంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యవజన సంఘం ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా సంఘం ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ యువకులు మరియు నాయకులు కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, మువ్వన్నెల జెండాకు వందనం సమర్పించారు. అనంతరం రాజ్యాంగ శిల్పి బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.:ఐక్యత ఉ దేశభక్తి:తో గ్రామంలోని యువత, పిల్లల్లు పెద్దలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.అంబేద్కర్ ఆశయాలు: బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడుస్తూ, సమాజంలో సమానత్వం, ఐక్యత మరియు పురోగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానికులకు, పిల్లలకు తినుబండారాలు మరియు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూజన సంఘం బాధ్యులు చింతకింది సిద్దు చిన్నబిక్కి శ్రీకాంత్ చిన్నబిక్కి ప్రసాద్ చిన్నబొక్కికందివవనం యాదయ్య అరుణ్కుమార్ చింతకింది రవీందర్ చిన్నబిక్కి అరుణ్కుమార్ పెద్దబొక్కి నర్సింలు చిన్నబిక్కి రమేష్ చినబిక్కి రాజు చిన్నబొక్కి భాస్కర్ , పెద్దబొక్కి చెన్నయ వంశీ కృష్ణ అజయ్ జగదీష్కుమార్ వార్డ్ సభ్యులు చిన్నబిక్కి క్రిష్ణాయ్య నవనీత కందువనం రమేష్ మహమ్మద్ జహంగీర్ గ్రామ పెద్దలు, చిన్నబిక్కి చిన్నచెంద్రయా కాంధీవనం లక్ష్మయ్య పేదింటి. నర్సింలు చింతకింది నర్సింలు సురేష్ మహిళలు యువకులు మరియు ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

## ఐటీడీఏ ప్రాంగణంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ఐటీడీఏ అహర్నిశలు కృషి : పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :భద్రాచలం ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీవో బి. రాహుల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ తదితర మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి త్యాగధనుల స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రత్యేక విద్యా క్యాలెండర్లు, కెరీర్ గైడెన్స్, టీఎల్ఎం ప్రదర్శనలు, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గిరిజన విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడంతో పాటు ఐఐటీ, ఎన్ఐటీ ప్రవేశాల్లో ప్రతిభ కనబరచడం గర్వకారణమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరచి, మారుమూల ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, మొబైల్ మెడికల్ టీమ్స్, బైక్ అంబులెన్స్ సేవలను



అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. గిరిజన మహిళల స్వయం ఉపాధి కోసం భద్రగిరి మార్ట్ ద్వారా వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. ఐటీడీఏ పరిధిలో నైపుణ్యాభివృద్ధి, వ్యవసాయం, మత్స్య, ఉద్యాన, ఇంజనీరింగ్, విద్యుత్, గిరిజన సంక్షేమ రంగాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియాన్ని ఇప్పటివరకు సుమారు 2.50 లక్షల మంది సందర్శించారని, మ్యూజియానికి రాష్ట్ర స్థాయి ఉత్తమ పురస్కారం లభించిందని తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, కోయ భాష పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కొండరెడ్ల కుటుంబాల సమగ్ర సర్వే నిర్వహించినట్లు చెప్పారు. అటవీ హక్కుల పరిరక్షణతో పాటు పర్యావరణ సంరక్షణ, పోడు భూముల్లో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు.దేశవ్యాప్తంగా గిరిజన సంక్షేమ పథకాల అమలులో ఉత్తమ ఐటీడీఏగా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం భద్రాచలం ఐటీడీఏకు గర్వకారణమని పీవో రాహుల్ పేర్కొన్నారు. గిరిజనుల సర్వతోముఖాభివృద్ధికి ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 15 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగారాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి పి. సుదర్శన్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. ఆయా శాఖల వారీగా అమలు చేసిన వివిధ ప్రజా సంక్షేమ పథకాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఆర్టీసీ, విద్యుత్, పౌర సరఫరాలు, హౌసింగ్ తదితర శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబర్చి పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు, టైం స్కూల్ చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి పి.సుదర్శన్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, నగర మేయర్ ఉమారాణి, రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు, డీఎఫ్ఓ ప్రశాంత్ బాజీరావు పాటిల్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీఓ సందీప్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు,జర్నలిస్టులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.



తల్లాడ ,ఆగస్టు15, లోకల్ గైడ్:మండలం బిల్లుపాడు గ్రామపంచాయతీ నందు హైస్కూల్ దగ్గర 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణకు గ్రామపంచాయతీ కార్యదర్శి,ఆశావర్కర్స్, స్కూల్ సిబ్బంది, బిల్లుపాడు సర్పంచ్ ఎనిక కృష్ణవేణి నరసింహారావు, తల్లాడమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామప్పరావు, జక్కంపూడి రమేష్, బిల్లుపాడు మాజీ ఎంపీటీసీ బత్తుల రామదాసు, రాయల లక్ష్మయ్య, ఇంజం నరసింహారావు,ఇనపనూరి బాబు, నారపోగు ప్రభాకర్,తదితరులు పాల్గొని జాతీయ జెండా ను ఎగరవేసి జాతీయ జీతం పాడారు. తరువాత 10 తరగతిలో ఉత్తీర్ణంగా మార్కులు సాధించి మొదటి స్థాయిలో ఉన్న దిక్షత కు స్వర్గీయులు జక్కంపూడి కృష్ణమూర్తి ప్రేమాలత జ్ఞాపకంగా వారి కుమారులు జక్కంపూడి కిషోర్ జక్కంపూడి రాము 10000? బహుమతి గా అందించారు. రెండవ స్థాయిలో నిలిచిన విద్యార్థి వంశీ కి బాపనయ్య రూపతమ్మ జ్ఞాపకార్థంగా 5000? బహుమతిగా అందించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రేవంత్ రెడ్డి విద్యార్థులకు అల్పాహార పథకం పెట్టిన సందర్భంగా విద్యార్థులకు పాలు తాగడానికి ఇబ్బందిగా ఉంది అని గమనించిన సామినేని రామప్పరావు 5000? గ్లాసులు పాఠశాల విద్యార్థులకు బహుమానం గా అందజేశారు.

## త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య భారత్
## గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా
## జెండా ఆవిష్కరించిన సర్పంచ్ దయానంద్ గుప్తా



కొత్తూరు ఆగస్టు 15 (లోకల్ గ్రైడ్)స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ దయానంద్ గుప్తా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు.దేశ అభివృద్ధిలో యువత,విద్యార్థులు బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల త్యాగఫలమే స్వాతంత్రం వచ్చింది
## మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట, ఆగస్టు 15 (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ 121 డివిజన్ లో శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ డివిజన్ పరిధిలోని రాధానగర్, తిరుమల గార్డెన్, పిఎన్టి కాలనీల అలాగే పాఠశాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... స్వాతంత్ర సమరయోధులు త్యాగం చేస్తేనే మనకు స్వాతంత్రం వస్తుందని అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళలు కాలనీవాసులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న ఆమనగల్లు లో ఉచిత కంటి వైద్య శిబిరం



లోకల్ గైడ్ఆమనగల్లు: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ పీఆర్ఓ ఎం.ఏ. పాషా తెలిపారు.రంగారెడ్డి జిల్లాఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆమనగల్లు మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కంటిచూపు మందగించడం, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరానికి హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు, తమ ఫోన్ నంబర్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని పీఆర్ఓ పాషా తెలిపారు.కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి అని ఆయన విజ్ఞప్తి చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## కొత్తూరులో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మాజీ మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్



కొత్తూరు ఆగస్టు 15 (లోకల్ గ్రైడ్) కొత్తూరు మున్సిపల్ పరిధిలోని జ్యోతిరావు పూలే విగ్రహ వద్ద 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కొత్తూరు మాజీ మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. బ్రిటిష్ పాలకుల అరాచకాలను ఎదురొడ్డిన ఎంతో మంది అమరుల ప్రాణ త్యాగాల వల్ల స్వాతంత్రాన్ని సాధించుకోగలిగాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బ్యాగరి యాదయ్య,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోవింద్ రెడ్డి,కరోళ్ల లక్ష్మయ్య,బండి కృష్ణ,రవి నాయక్,మేకల రాఘవేందర్ యాదవ్,వంశి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం బస్టాండ్ సమీపంలో భద్రాద్రి టాటా మ్యాజిక్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాచలం మాజీ శాసనసభ్యులు, ఏఐసీసీ సభ్యులు, శాశ్వత ఆహ్వానితులు పొదెం వీరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా పొదెం వీరయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భద్రాద్రి టాటా మ్యాజిక్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు అంకాళ జగన్, రామకృష్ణ, అశోక్, కరుణాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, తమ్మల్ల వెంకటేశ్వరరావు, కొలపూడి వరుణ్, కాపుల శ్రీను, కొండా సతీష్, ముత్యాల సాయి భార్గవ్, సెల్ శెట్టి జయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పందాల సరిత, పద్మాప్రియతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం
## సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహన్
## సిడి తాండలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కొత్తూరు ఆగస్టు 15 (లోకల్ గ్రైడ్)అమరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యమని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహన్ అన్నారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిగామ మండలంలోని సీడీ తాండ గ్రామపంచాయతీ కార్యాలయం లో స్థానిక సర్పంచ్ గబ్రు చౌహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిడి తాండ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ,నేతాజీ సుభాష్ చంద్రబోస్,అల్లూరి సీతారామరాజు,చంద్రశేఖర్ ఆజాద్,సర్దార్ వల్లభాయ్ పటేల్,జవహర్‌లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు.స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వారి వీరోచిత పోరాటం వల్లే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రవీందర్ నాయక్,ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, వార్డు సభ్యులు జటావత్ రాజేష్,జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్,బుజ్జి శంకర్ నాయక్,శ్రీను నాయక్,శాంతి శ్రీను నాయక్,నాగేష్ నాయక్, పత్తి శ్రీను నాయక్,తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం
## రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగస్టు 15:భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు చేసిన నిరంతర పోరాటం, త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌తో పాటు ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు దేశ స్వాతంత్ర్య సాధనలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. దేశం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు.భిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, భాషలు, ఆచార వ్యవహారాలు కలిగినప్పటికీ 'భిన్నత్వంలో ఏకత్వం' అనే స్ఫూర్తితో భారతదేశం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.యువతే దేశానికి అతిపెద్ద సంపదప్రపంచంలోనే భారతదేశంలో యువత అధికంగా ఉండటం దేశానికి గొప్ప సంపద అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువతలోని ప్రతిభ, శక్తి, సృజనాత్మకతను సద్వినియోగం చేసుకుంటే దేశాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లవచ్చన్నారు. యువత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలతో పాటు దేశ సేవపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

## 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.




ఖమ్మం ఆగస్టు 15: లోకల్ గైడ్ : ఈ సందర్భంగా ఆపరేషన్ సర్కిల్, ఖమ్మం కార్యాలయంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని అందిస్తూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుల సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ కీలకపాత్ర పోషిస్తోందని పేర్కొంటూ, ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంతో పాటు వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. సంస్థ ప్రగతి, అభివృద్ధి మరియు విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు సమిష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు అధికారులు, ఉద్యోగులు మరియు కార్మికులకు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో తరఫున ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు ఉద్యోగులు గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క దివాకర,జిల్లా కలెక్టర్‌లి గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అదేవిధంగా, సంస్థ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు ఉద్యోగులు గౌరవనీయులైన కర్నాటి వరుణ్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్, ఖమ్మంలో విద్యుత్ శాఖ స్టాల్ మరియు శకటాన్ని ఏర్పాటు చేసి, ట్రాన్స్‌ఫార్మర్లు, భద్రతా పరికరాలు మరియు విద్యుత్ శాఖకు సంబంధించిన ఇతర అంశాలను ప్రదర్శించారు. శకటం మరియు స్టాల్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సందర్శకులు విద్యుత్ శాఖ అందిస్తున్న సేవలు, భద్రతా పరికరాలు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర అంశాలను ఆసక్తిగా పరిశీలించారు. గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు సైతం విద్యుత్ శాఖ శకటం మరియు స్టాల్‌ను సందర్శించి, అక్కడ ప్రదర్శించిన అంశాలను ఆసక్తిగా తిలకించారు.శకటం ద్వారా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ శాఖ పోషిస్తున్న కీలకపాత్రతో పాటు సంస్థ అందిస్తున్న విద్యుత్ సేవలు, ప్రగతి అభివృద్ధిని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలు. ఏడి, ఏఈ డివిజనల్ ఇంజనీర్లు, , అకౌంట్స్ సిబ్బంది, సిబ్బంది, ఆర్టిజన్లు, సిబ్బంది, సిబ్బంది మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## బాలికల కళాశాల కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్, ఆగష్టు 15: దేశ 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం బుద్ధిరాజ్ కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు దక్కింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, జిల్లా ఇంచార్జి కలెక్టర్ భుజంగరావు, పోలీస్ కమిషనర్ కృష్ణ చైతన్య చేతుల మీదుగా ఈ అవార్డ్ ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్, జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సంఘం అధ్యక్షుడు చిన్నయ్య, జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు నర్సయ్య పాల్గొన్నారు.

## రేషన్ కార్డులపై ప్రధాని
## మోదీ ఫోటో లేకపోవడం ప్రజలను అవమానించడమే.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను స్మార్ట్ కార్డుల రూపంలో అందిస్తామని ప్రకటించడం స్వాగతించదగ్గ విషయమే. అయితే, దేశంలోని పేదలకు ఉచితంగా ఒక్కో వ్యక్తికి నెలకు 5 కిలోల ఉచిత బియ్యం అందిస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పట్ల కనీస గౌరవం లేకుండా కొత్త రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో లేకపోవడం విడ్డూరంగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం పథకం ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అందించే రేషన్ కార్డులపై మాత్రం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల ఫోటోలకు ప్రాధాన్యత ఇవ్వడం రాజకీయ ప్రచార ధోరణిని స్పష్టంగా చూపిస్తోందన్నారు."ప్రజల సొమ్ముతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు రాజకీయ రంగు పులమడం సరికాదు. పేదలకు 5 కిలోల ఉచిత బియ్యం అందిస్తున్న కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలి" అని అన్నారు.రేషన్ కార్డు అనేది పేద కుటుంబాలకు అత్యంత ముఖ్యమైన ప్రభుత్వ పత్రం అని, దానిని రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చకుండా ప్రజా సంక్షేమానికి సంబంధించిన సమాచారాన్ని పారదర్శకంగా అందించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం--రాష్ట్ర ప్రభుత్వం కలిసి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల విషయంలో ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని, కొత్త స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని సూచించే వివరాలను పొందుపరచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# త్యాగాల స్ఫూర్తితో.. త్రివర్ణ శోభతో పులకించిన పట్టణం!

### 80వ స్వాతంత్ర్య వేడుకలకు ఘన వైభవం
### ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, రాజకీయ పార్టీలు, విద్యాసంస్థల్లో రెపరెపలాడిన జాతీయ జెండా..
### దేశభక్తి నినాదాలతో మార్మోగిన జనజీవనం
### అమర వీరుల త్యాగాలకు ఘన నివాళి.. అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి ప్రతిజ్ఞ



లోకల్ గైడ్, ఆమనగల్లు, ఆగస్టు 15:రంగారెడ్డి జిల్లాఆమనగల్లు పట్టణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, రాజకీయ పార్టీలు, విద్యాసంస్థలు, వివిధ ప్రజా సంఘాలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలు, ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించి స్వాతంత్ర్య వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన వేడుకలుఆమనగల్లు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణబీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కోర్టు ఆవరణలో జాతీయ పతాకావిష్కరణఆమనగల్లు కోర్టు ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో జడ్జి అరుణ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. న్యాయవ్యవస్థ విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి, పౌరుల హక్కులు--బాధ్యతలను గుర్తుచేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలుఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటుకున్నారు. పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సేవల్లో సమిష్టిగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.పోలీస్ స్టేషన్‌లో దేశభక్తి నినాదాలుఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్‌హెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని జెండాకు సెల్యూట్ చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.ప్రభుత్వ శాఖల్లో పతాకావిష్కరణఆమనగల్లు మండలంలోని తహసీల్దార్ (ఎంఆర్ఓ) కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, పోలీస్--ఎక్సైజ్ శాఖ, ప్రభుత్వ ఆసుపత్రి, విద్యుత్ సబ్‌స్టేషన్ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.మార్కెట్ యార్డులో యాట గీతా నరసింహులు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రైతులు, మార్కెట్ యార్డు సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు. పోలీస్--ఎక్సైజ్ కార్యాలయంలో బత్యానాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించి దేశభక్తి స్ఫూర్తిని చాటుకున్నారు.విద్యాసంస్థల్లో విద్యార్థుల సందడిపట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చారు. "జై హింద్.. భారత్ మాతాకీ జై" నినాదాలతో విద్యార్థులు పరిసరాలను మార్మోగించారు.విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ దేశం పట్ల తమ బాధ్యతను అర్థం చేసుకోవాలనే సందేశాన్ని కార్యక్రమాల ద్వారా అందించారు. పాఠశాలలలో జాతీయ పతాకావిష్కరణ అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.బ్యాంకులు, ప్రైవేట్ సంస్థల్లోనూ జాతీయ పతాకానికి వందనంఆమనగల్లు పట్టణంలోని వివిధ ప్రైవేట్ బ్యాంకులు, వ్యాపార సంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థలు, సేవా సంస్థలు, ప్రజా సంఘాలు, ఇతర సంస్థలు కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశానికి వందనం చేశాయి. ఉద్యోగులు, యాజమాన్య ప్రతినిధులు, సిబ్బంది కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.త్యాగాల స్ఫూర్తితో అభివృద్ధి చెందిన భారత్ వైపు అడుగులుస్వాతంత్ర్యం అనేది కేవలం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదని, స్వేచ్ఛను బాధ్యతగా వినియోగిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పలువురు నాయకులు, అధికారులు పేర్కొన్నారు.స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయులతో పాటు అనేక మంది తెలిసిన, తెలియని స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి కలల భారతదేశాన్ని నిర్మించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు."స్వాతంత్ర్యం వచ్చింది.. ఇప్పుడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామా? ఆ స్వేచ్ఛను దేశ ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నామా?" అనే ప్రశ్నకు ప్రతి పౌరుడు తన కర్తవ్యంతో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.దేశాన్ని ప్రపంచ పటంలో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు విద్య, విజ్ఞానం, వ్యవసాయం, సాంకేతికత, పారిశ్రామిక రంగాలతో పాటు శాంతి భద్రతలు, సామాజిక ఐక్యతలోనూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ విధంగా ఆమనగల్లు పట్టణం మొత్తం త్రివర్ణ పతాకాలతో కళకళలాడుతూ, దేశభక్తి నినాదాలతో మార్మోగుతూ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా, జాతీయ స్ఫూర్తితో జరుపుకుంది.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ఐలకమర్రి రాంరెడ్డి


## యామపూర్ సహకార సంఘం ఇంచార్జి సిఈఓ గా రాంప్రసాద్ పాలకవర్గం సమక్షంలో బాధ్యతల స్వీకరణ



యామపూర్ ఆగస్టు 15 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జి సీఈవోగా కుంట రాంప్రసాద్ శనివారం పాలకవర్గం సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో సీఈవో గా బాధ్యతలు




చేపట్టారు ఈ సందర్భంగా సంఘం చైర్మన్ ఆకాంతి రాజన్న డైరెక్టర్లు రైతులు కలిసి నూతన సీఈఓ రాంప్రసాద్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు సహకార సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గజ్జె గంగాధర్ ధోనికిరాజన్న గడ్డంశంకర్ కుమ్మరిపెల్లిమల్లేశం అన్నారపు రాజిరెడ్డి పట్నం నర్సయ్య భాజన్నోల్లాభాస్కర్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడపల్లి మురళి రైతులు ఖానాపూర్ నర్సయ్య మెత్కూరి సత్యంగౌడ్ బుర్రి లక్ష్మీనారాయణ గుండ రాజేందర్ నాయని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## డబ్బాల ముందు మొరం పోసిన వారిపై చర్యలు తీసుకోవాలి: బీజేపీ రాష్ట్ర నాయకుడు దారాసింగ్



చిన్నంబావి ఆగస్టు 15 :వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలోని శుక్రవారం రోజు జరిగిన ఘటనపై స్పందించిన బిజెపి నాయకులు చిరు వ్యాపారస్తుల డబ్బాల ముందు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు దౌర్జన్యంగా మొరం పోసి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపిస్తూ బాధిత కుటుంబాలను బీజేపీ రాష్ట్ర నాయకుడు దారాసింగ్ శనివారం పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పేద చిరు వ్యాపారులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల ఉపాధికి భంగం కలిగిస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని, వారి సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరఫున అండగా నిలిచి పోరాడుతామని దారాసింగ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కురుమయ్య, రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, దారాసింగ్, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకుడు చెన్నయ్య యాదవ్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో రేషన్ కార్డులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆగస్టు 15 రాష్ట్రవ్యాప్తంగా 1.05 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు – ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్యూఆర్ కోడ్‌తో కార్డుకు పటిష్ట భద్రతస్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారుల గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని– ఆలేరు శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ తో కలసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోం, జనగామ మున్సిపల్ ఛైర్పర్సన్ కడకంచి బాలమణి, డిసిసి అధ్యక్షురాలు అధ్యక్షురాలు ధన్వంతి నాయక్,యాదగిరిగుట్ట ట్రెస్ట్ బోర్డు డైరెక్టర్ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. ప్రతి కుటుంబానికి 6 కిలోల బియ్యం పొందే సౌకర్యంతో పాటు, క్యూఆర్ కోడ్ ద్వారా స్మార్ట్ రేషన్ కార్డుకు భద్రత కల్పించామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1.05 కోట్ల కుటుంబాలకు సుమారు రూ. కోటి 87 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, తద్వారా సుమారు 3.43 కోట్ల మంది ప్రయోజనం పొందనున్నారని చెప్పారు.పుట్టిన పిల్లల నమోదు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.స్మార్ట్ రేషన్ కార్డుతో సంక్షేమ సేవలు అందించుట, ప్రతి చివరి గడపకు పథకాల ఫలితాలను చేరవేయుట, ఆరు కిలోల బియ్యం సరఫరా, క్యూఆర్ కోడ్ ద్వారా రేషన్ పరిమాణాన్ని పరిశీలించడం, ఆరోగ్య పథకాలు, విద్యా ఫీజు రాయితీలు, ఇతర ప్రయోజనాలకు కార్డు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. ఒంటరి మహిళలు, డయాలిసిస్‌తో ఇబ్బందులు పడుతున్న వారు, అర్హులైన ఇతరులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడంలో జనగామ జిల్లా ముందంజలో ఉండేలా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌ను, విప్ అభినందించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం సంతోషకరమన్నారు. ఆధార్ కార్డు తరహాలో స్మార్ట్ రేషన్ కార్డు కూడా రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.మీ సేవా కేంద్రం ప్రారంభంఅనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మీ – సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంలతో కలిసి ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు.మీ – సేవా కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించి, వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓలు గోపిరామ్, కిరణ్ ప్రకాష్, డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల మడుగు హైస్కూల్ విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఘన సత్కారం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగష్టు 15 ప్రతినిధి

అశ్వాపురం: మల్లెల మడుగు హైస్కూల్‌లో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలలో మొదటి, రెండవ, మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థులను 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. 1990--91 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు శివారపు రవీంద్రచారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఘనంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించడం, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగేలా ప్రోత్సాహాన్ని అందించడం



తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభకు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం తోడైతే.. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధిస్తారని ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఆకాంక్షించారు

### పాత జ్ఞాపకాలకు కొత్త తరానికి ప్రోత్సాహం ...

అశ్వాపురం : మల్లెలమడుగు: రాజ 2006--07 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ పాఠశాలతో ఉన్న అనుబంధాన్ని కొనసాగిస్తూ, ప్రస్తుత పదో తరగతి విద్యార్థులను ప్రోత్సహించారు. చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. 20 ఏళ్ల నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూనే కొత్త తరానికి ప్రోత్సాహం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు రాజ 2006--07 బ్యాచ్ తరపున ప్రథమ బహుమతి: రూ 3,016 మరియు షీల్డ్, ద్వితీయ బహుమతి: రూ 2,016 మరియు షీల్డ్, తృతీయ బహుమతి: రూ 1,516 మరియు షీల్డ్, నాలుగో బహుమతి: రూ 1,516 మరియు షీల్డ్ అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పురమ సతీష్, చల్లంగి రాము, సామకూరి సాగర్, తులసి హేమాశ్రీ, గంధం బాలకృష్ణ, రెడ్డి రాజుల శ్రీకాంత్ పాల్గొన్నారు...

## ఆలేరు నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా దడిగే రమేష్ ఎన్నిక



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆగస్టు 15:ఆలేరు ప్రెస్‌క్లబ్‌కు నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నికప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఐక్యతకు నిదర్శనం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తి గౌరవం కోసం నిరంతర కృషి చేస్తాం నూతన అధ్యక్షుడు దడిగే రమేష్, ప్రధాన కార్యదర్శి సిరిగిరి స్వామిఆలేరు పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో రాజ్యాంగబద్ధంగా వర్కింగ్ జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు శనివారం ప్రశాంత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియను ప్రజాస్వామ్యబద్ధంగా పూర్తి చేయగా, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా జర్నలిస్టులు పరస్పరం అభినందనలు తెలుపుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా జూల శ్రీధర్, పి. మాధవరెడ్డి, అధ్యక్షుడిగా దడిగే రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎలుగల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శిగా సిరిగిరి స్వామి, ఉపాధ్యక్షులుగా ఆరె నరేష్, బోడ నరేష్, దూడల సాగర్, కోశాధికారిగా గంగదారి శ్రావణ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా కొంతం సిద్ధార్థ, ఎలుగల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా ఆరే భాను ప్రసాద్, కాసగళ్ల మహేందర్, గౌరవ సలహాదారులుగా ఎర్ర జాన్సన్, హనుమకొండ ఉపేంద్ర చారి, మల్లి శ్రీను ఎన్నికయ్యారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా జూకంటి అనిల్, దాసి శంకర్, షానూర్ బాబా, శివకుమార్, జూకంటి బీరప్ప, దడిగే అనిల్, బైరీ విశ్వనాథం, ఎం. బాలు, చింతకింది కృష్ణ, ఎం.డి. హనీష్, ఉపేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్ శంకర్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆగస్టు 15 ఆలేరు హ్యాండ్లూమ్ వీవర్స్ కో–ఆపరేటివ్ సొసైటీ వద్ద చైర్మన్ దాసి శంకర్ జాతీయ జండా ఆవిష్కరించారుఈ సందర్భంగా దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహాయోధులను వారి చరిత్రను కీర్తించారు ఈ కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి హ్యాండ్లూమ్ వీవర్స్ సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది రంగా,ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రమేష్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్ చింతకింది మురళి, మున్సిపల్ కౌన్సిలర్లు, హ్యాండ్లూమ్ వీవర్స్ డైరెక్టర్లు అంకం మల్లేశం ఎలగందుల ఉమా ఋషి,బింగి నర్సింహులు,అందె రాములు, ఎలగందుల పద్మ, బేతి భాగ్య, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలు




నార్పల :ఆగస్టు 15)నార్పల మేజర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీమతి మమతా దేవి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆధునికరించిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, జండావందన కార్యక్రమము నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పంచాయతీ కార్మికులు అందరికీ నిత్యవసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్యామల. పంచాయతీ అభివృద్ధిఅధికారి బి. శ్రీనివాసులు జూనియర్ అసిస్టెంట్ గౌసియా, పంచాయతీ కార్యదర్శులు మదన్ పరుశురాం నిరంజన్ సచివాలయ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

## చల్లూరు గ్రామంలో యువకుడు ఉరివేసుకొని మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట ఆగస్టు 15 రాజపేట మండలంలోని చల్లూర్ గ్రామ పరిధిలో ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన అనగా తేదీ 15.08.2026 వ రోజున ఉదయం 09:00 గంటలకు శ్రీ బడే పరుషరాములు తండ్రి: పెంటయ్య, ఇచ్చిన పిర్యాదు మేరకు తన సొంత అన్నయ్య అగు బడె నాగరాజు తండ్రి పెంటయ్య, 41 సం, వయస్సుగల వక్తికి సుమారు 4–5సంవత్సరముల క్రితం తనకు తన భార్యతో విడాకులు అయిన కారణంగా నాగరాజు మద్యానికి బానిసయ్యాడు తాను త్రాగినమైకంలో తన తల్లిదండ్రులతో కుటుంబ సబ్యులతో గొడవ చేస్తుండగా సోదరులు ఇద్దరు తల్లిదండ్రులు ఇతర ప్రాంతలలో ఉంటూ పనిచేసుకొని జీవనం గడుపుతున్నారు. మృతుడు చల్లూరులోని తన ఇంట్లో ఒంటరిగా నివసిస్తు కులీ పనిచేస్తూ జీవనం గడుపుతున్నాడు.ఈ క్రమంలో, ఒంటరిగా ఉంటున్న నాగరాజు తీవ్ర మానసిక వేదనకు గురైన తేదీ.14/15.08.2026 వ రోజున రాత్రి సమయంలో చల్లూరులోని తన ఇంట్లో ఉరివేసుకుని మరణించాడు అని ఇచ్చిన పిర్యాదు మేరకు దర్యాప్తు నిమిత్తం కేసు నమోదు చేయనైనది.

## లక్ష్మిపల్లి గ్రామంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చిన్నంబావి ఆగస్టు 15వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మిపల్లి: గ్రామంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష్మిపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రను, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు తదితర మహనీయులు



చేసిన పోరాటాలను, వారి త్యాగాలను స్మరించుకున్నారు.ఎన్నో సంవత్సరాల పాటు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో వేలాది మంది వీరులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం పోరాడారని, వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛా భారతదేశం లభించిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవడంతో పాటు, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీటీసి సభ్యులు కృష్ణప్రసాద్ యాదవ్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, చిన్నారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయం!దేశభక్తి -- ఐక్యత -- సమగ్రత మనందరి బాధ్యత జై హింద్! జై భారత్!

## వేంపేటలో ఘనంగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం వేడుకలు ఘనంగా నిర్వహించారు



జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం ఆగష్టు 15 ఈరోజు జరిగిన దేశ 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వేంపేట గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం వేంపేట శాఖ తరపున వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేంపేట గ్రామ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు జిల్లా పరిషత్ మరియు మండలపరిషత్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు,పాల్గొని ప్రజా ప్రతినిధులు కుల పెద్ద మనుషులు జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## కొప్పునూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చిన్నంబావి ఆగస్టు 15 వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల కొప్పునూర్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాము డు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు.అనంతరం చిన్నారి విద్యార్థులు దేశభక్తి గీతాలకు, వివిధ సాంస్కృతిక అంశాలకు నృత్య ప్రదర్శనలు ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం సర్పంచ్ వడ్డెమాన్ బిచ్చన్న, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా 3వ వార్డు సభ్యులు శ్రీమతి లక్ష్మి భర్త నాగరాజు, పాఠశాల విద్యా వాలంటీర్‌కు మూడు నెలల గౌరవ వేతనం అందజేస్తానని ప్రకటించారు. విద్య పట్ల వారి



అభిమానం, విద్యార్థుల పట్ల చూపిన ప్రోత్సాహానికి పాఠశాల బృందం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. మధు , శ్రీవిద్య, గ్రామ ఫ్రీ ప్రైమరీ టీచర్ భవానీ, ఆయా సునీత, అంగన్వాడీ కార్యకర్త ఖాజాభాను,స్వీపర్ షెహజాది , మరియు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జై హింద్! వందే మాతరం!

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

### -జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చిన జిల్లా కలెక్టర్ ప్రియాంక.....



నారాయణపేట జిల్లాప్రతినిధి1580 వ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ పే ట జిల్లా కలెక్టరేట్ లో శనివారం స్వాతంత్ర్య దినోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రి యాంక జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించి, పోలీసుల గౌరవ వంద నాన్ని స్వీకరించారు. ఈసందర్భం గా కలెక్టర్ అధికారులు,సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్యదినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగా లు చేసిన మహనీయుల సేవల ను ప్రతి ఒక్కరూ స్మరించుకోవా లని, వారి ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో ప నిచేయాలని సూచించారు.ప్రభు త్వ అధికారులు, సిబ్బంది బాధ్య తాయుతంగా విధులునిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అం దించాలని కలెక్టర్ తెలిపారు. వి ద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాల ను సాధిస్తూ, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఆ కాంక్షించారు.అనంతరంవిద్యార్థు లకు కలెక్టర్ నోట్‌బుక్‌లను పంపి ణీ చేశారు.ఈ కార్యక్రమంలోఅద నపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను, డీ ఆర్‌ఓ రాజేశ్వరి,డిప్యూటీ కలెక్టర్ ఫణి కుమార్, ఏవో అనిల్ కుమా ర్, జిల్లా పౌర సంబంధాల అధికా రి రషీద్,కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధి లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.-క్యాంపు కార్యాలయం, జెడ్పీ కా ర్యాలయంలో జెండా ఆవిష్కరణఅంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రియాంక తన క్యాంపు కార్యాల యంలో జాతీయ జెండాను ఆవి ష్కరించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యా లయంలో నూ జాతీయ పతాకా న్ని ఆవిష్కరించి,అధికారులు,ఉ ద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపా రు.

## త్యాగ ధనుల ఆశయాలను ఆద ర్శంగా తీసుకుని దేశ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

### -నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్ట ర్ వినీత్.....



నారాయణపేట జిల్లాప్రతినిధి15 80 వ, స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణ పే ట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో శనివారం ఘనంగా స్వా తంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జాతీయ జెం డాను ఆవిష్కరించి, జెండాకు గౌ రవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్ట ర్ వినీత్ నారాయణపేట జిల్లా ప్ర జలకు, జిల్లా పోలీస్ అధికారుల కు, సిబ్బంది కి 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపా రు.ఎస్పీ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు త మ ప్రాణాలను, జీవితాలను త్యా గం చేయడం వల్లే నేడు దేశ ప్రజ లంతా స్వేచ్ఛా వాయువులు పీ లుస్తూ స్వతంత్రంగా జీవిస్తున్నా రని తెలిపారు.



స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులత్యాగాలను ప్రతిఒక్కరు ఎల్లప్పు డూ స్మరించు కోవాలని సూచిం చారు. స్వాతంత్ర్య సమర యో ధుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశ అ భివృద్ధిలో తమవంతు పాత్ర పో షించాలని,బాధ్యతాయుత మై న పౌరులుగా ఎదిగి దేశ సేవకు కృషి చేయాలని ఎస్పీ పిలుపు ని చ్చారు.ప్రజా సేవే పోలీసులప్రధా న లక్ష్యం జిల్లా పోలీస్ అధికారు లు, సిబ్బంది అందరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందు కు అంకితభావంతో విధులు ని ర్వహిస్తున్నారని ఎస్పీ అభినం దించారు.ఇదే స్ఫూర్తి,ఉత్సాహం తో మరింత సమర్థవంతంగా ప నిచేసి నారాయణపేట జిల్లా పో లీస్ శాఖకు మంచి పేరు తీసు కురావాలని సూచించారు.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ కు అప్పగించిన బాధ్యతలను ని బద్ధతతో,నిజాయితీతో, క్రమశిక్ష ణతో నిర్వర్తించాలని తెలిపారు. ప్రజల సమస్యలను సానుభూతి తో విని, వారికి చట్టపరంగా తక్ష ణ సహాయం అందిస్తూ ప్రజల ఆ దరాభిమానాలను పొందాలని సూచించారు.తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో నే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగి స్తున్న పోలీస్ వ్యవస్థగా మంచి గుర్తింపు పొందిందని ఎస్పీ తెలి పారు. మారుతున్న కాలానికి అ నుగుణంగా ప్రతి పోలీస్ అధికా రి, సిబ్బంది ఆధునిక సాంకేతిక తను పూర్తిస్థాయిలో అలవర్చు కుని విధుల్లో సమర్థవంతం గా వినియోగించుకోవాలని సూచిం చారు. సైబర్ నేరాలు, ఆధునిక నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తు న్నందున పోలీస్ సిబ్బంది ఎప్ప టికప్పుడు కొత్త సాంకేతికత, ఆ ధునిక పోలీసింగ్ విధానాల పై అవగాహన పెంచుకోవాలని తె లిపారు.పోలీసులు ప్రజలకు చే రువగా ఉంటూ, ప్రజలతో మమే కమై విధులు నిర్వర్తించాలని ఎ స్పీ సూచించారు.ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం,వారి సమస్యలను పరిష్కరించడం, శాంతి భద్రతల ను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన వి ధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ ప్రజలకునాణ్యమైన సేవలు అం దించాలని, పోలీస్ శాఖపై ప్రజ లకు మరింత నమ్మకం కలిగేలా పనిచేయాలని ఎస్పీ సూచించా రు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్‌ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్‌ఐలు, డీపీఓ సిబ్బంది, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది త దితరులు పాల్గొన్నారు.

## వరి పంటకు బదులుగా, ఆరుత డి పంటలు సాగు చేయండి.

### -జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక..



నారాయణపేట జిల్లాప్రతినిధి15)నారాయణపేట జిల్లాలో ని రైతు సోదరులు వానకాలం 2026 సీ జన్లో ఎల్ నినో ప్రభావం మూలం గా వర్షా బావ పరిస్థితులు నెలకొ న సందర్భం లో రైతులు ఎక్కువ విస్తీర్ణంలో వరి పంటలు సాగు చే సి నష్టపోయే దానికంటే ముందు గానే ఇతర ఆరుతడిపంటలు సా గు చేసు కోవడం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు తీ సుకుని అవకాశము ఉన్నదనీ జి ల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలి పారు. ముఖ్యంగా ఈ సంవత్సర ము వర్షాలు సరిగా పడనందున బావులు, బోర్లు, కుంటలు, చెరు వులు రిజర్వాయర్లలో తగినంత నీళ్లు లేనందున వరి పంటకు సా గు చేయడానికి అవకాశం లేదు కావున రైతులు ఈ నెలచివరి వ రకు పెసర మినుములు మొక్క జొన్నలు, ఉలువలు, అలసంద, ఆముదము,నువ్వులు,ప్రొద్దుతి రు గుడు పువ్వు తదితర పంట లను సాగు చేసుకోవాల్సింది గా నారాయణపేట జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: ఆర్డీవో సురేష్



మంథని, ఆగస్టు 15 : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంథని ఆర్డీవో సురేష్ పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సురేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో సమరయోధులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని తెలిపారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని అన్నారు. సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, బాధ్యతాయుతమైన పౌరసత్వంతో ముందుకు సాగాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఘనంగా స్వాతంత్ర్య వేడుకలుమంథని పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టు, పోలీస్ స్టేషన్, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆరిఫోద్దీన్,



మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీజారెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మంథని కోర్టులో సీనియర్ సివిల్ న్యాయమూర్తి భవాని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి అపర్ణ మల్లాది, అదనపు సివిల్ న్యాయమూర్తి సుధారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మంథని పోలీస్ స్టేషన్‌లో సీఐ బుద్దే స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించగా, ఎస్సై సందీప్‌కుమార్ గౌరవ వందనం సమర్పించారు.శ్రీ సీతారామ సేవా సదన్‌లో అధ్యక్షుడు కర్నె హరిబాబు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్సిల్ రబ్బర్లు పంపిణీ




మక్తల్ ఆగస్టు 15 న్యూస్‌మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి దేవాలయం దగ్గర ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరి కృష్ణ మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల త్యాగఫలం వలన స్వాతంత్రం లభించడం జరిగిందని, అందరూ గాంధీజీ ఆశయాలను అనుసరించాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ప్లేగ్రౌండ్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు దొంత వెంకటేష్ వారి కుటుంబ సభ్యులు దాతల సహకారం తో బహుమతులు, నోట్ బుక్స్ పెన్సిల్స్, రబ్బర్లు , మొదలగునవి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కార్యదర్శి కొత్త ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు బిలకంటి నరసయ్య,కిరణ్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే ప్రజా ప్రభుత్వ బాధ్యత మంత్రి వాకిటి శ్రీహరి



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 15 "ప్రజల భద్రతే ప్రజా ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన అగ్నిమాపక కేంద్ర భవనానికి శనివారం మంత్రి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నూతన అగ్నిమాపక కేంద్ర భవనం పూర్తయితే అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు.

## ఇబ్రహీంపట్నం మండలంలో అన్నిగ్రామాల్లో 80వ స్వాత్రంత్ర దినోత్సవ కార్యమాలను ఘనంఘ జరుపుకోవడం జరిగింది




ఇబ్రహీంపట్నం ఆగస్టు15 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో వివరాలు ఇలాఉన్నాయి ఇబ్రహీంపట్నం మండలంలో అన్నిగ్రామాల్లో స్కూల్లాలో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు కార్యదర్శులు ప్రభుత్వ కార్యాలయల్లో అధికారులు తాశిల్దార్ ఎంపిడివో కార్యాలయాల్లో పోలీస్ స్టేషన్ లో



యువజన సంఘల ఆధ్వర్యంలో అధ్యక్ష ఉపాధ్యక్షులు యువకులు 80వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమాలను జండా ఎగురావేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది గ్రామాల్లో ర్యాలీలతో వీధులగుండ తిరుగుతూ దేశాభక్తి నినాదాలు చెప్పుతూ మహనీయులను కొనియాడుతూ దేశాభక్తి చాటుకున్నారు

# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి నియోజకవర్గర్ ప్రతినిధి ఆగస్టు 15జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడీఓసి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో నూతన డిజిటలైజ్డ్ ప్లాస్టిక్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటికి పైగా డిజిటలైజ్డ్, భద్రతా ప్రమాణాలతో కూడిన ప్లాస్టిక్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పన, పంపిణీకి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక



ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని ప్రభుత్వ విప్ తెలిపారు. దీని ద్వారా మహిళలు, విద్యార్థినులు విద్య, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాల కోసం స్వేచ్ఛగా ప్రయాణిస్తూ ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు సన్న బియ్యంతో పాటు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు 11 వేల మంది ఉపాధ్యాయుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. నవంబర్ నుండి రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు 5 లక్షల ప్రమాద బీమా అమలు చేయనున్నట్లు వివరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,... డూప్లికేట్ చేయడానికి వీలు లేని విధంగా 9 రకాల అత్యాధునిక భద్రతా ఫీచర్లతో నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొందేందుకు పోర్టబిలిటీ సౌకర్యంతో పాటు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ, స్కాలర్‌షిప్‌లు తదితర ప్రభుత్వ సేవలు, పథకాలలో గుర్తింపు కార్డుగా ఉపయోగపడే విధంగా రూపొందించినట్లు తెలిపారు. గత పదేళ్లుగా పాత రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజల సమస్యను పరిష్కరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 14,955 మంది, మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 7,197 మంది మొత్తంగా 22,152 మంది కుటుంబ సభ్యుల పేర్లను పాత రేషన్ కార్డుల్లో చేర్చినట్లు వెల్లడించారు.49,874 మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు కొత్తగా ఏర్పడిన కుటుంబాలకు సంబంధించి భూపాలపల్లి నియోజకవర్గంలో 11,836 మంది, మంథని నియోజకవర్గ పరిధిలో 5,485 మంది, హన్మకొండ జిల్లా పరిధిలోని శాయంపేట మండలంలో 17,301 మంది కలిపి మొత్తం 49,874 మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున, కార్డులోని సభ్యుల సంఖ్యను బట్టి గరిష్టంగా 36 కిలోల వరకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు.ఇందుకోసం ప్రభుత్వంపై ఏటా భారీ ఆర్థిక భారం పడుతున్నప్పటికీ పేదల సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. సన్న రకం వడ్లు పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.రైతు బీమా కింద అర్హులైన రైతు కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం, మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలకు సామాజిక భద్రత పింఛన్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\